RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :234 బుధవారం , డిసెంబర్ 17, 2025, పేజీలు -20 వెల :5/-



# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి



- అవసరమైన 200 ఎకరాల భూమి ఇస్తాం
- ట్రాన్సిట్ క్యాంపస్‌లో వెంటనే తరగతులు ప్రారంభం
- ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు మంజూరు
- జిల్లాలకు అనుగుణంగా 9 కేంద్రీయ విద్యాలయాలు
- 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయండి
- కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు సీఎం రేవంత్ వినతి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు -మిగతా2లో

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి



**పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి**

**రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి**

**సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని -మిగతా2లో



## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

**600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర -2లో

## ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు

**మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

## ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

**తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు.మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోను ఎండీ నాగిరెడ్డి సందర్శించారు. మొక్కలు నాటిన తరువాత -2లో

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

- 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం
- పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. -మిగతా2లో

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

**వెల్లడించిన పార్టీ నేత హరీష్ రావు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ఈ నెల 19న జరగాల్సిన బీఆర్ఎస్ఎల్పీ, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం వాయిదా పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఐఅఖీ) ఆదేశాల మేరకు డిసెంబర్ 21న ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ సీనియర్ నేత హరీశ్ రావు వెల్లడించారు. ఈ నెల 19వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు కూడా ఈ సమావేశంలో పాల్గొనడం కోసం వాయిదా వేయడం జరిగింది. ఈనెల 21న కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్ వేదికగా నిర్వహించే బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గౌరవ పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసన సభ్యులు పాల్గొననున్నారు. -మిగతా2లో

## కెసిఆర్ వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

**తెలంగాణలో బిఆర్ఎస్‌కు కాలం చెల్లిందన్న ఆది శ్రీనివాస్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కెసిఆర్ బయటకు వచ్చినా..కెటిఆర్ పాదయత్ర చేసినా ఉపయోగ మేమిటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బయటకు వచ్చినా చేసేదేమీ లేదన్నారు. కేటీఆర్ పాదయత్ర చేసి ఏం సాధిస్తారని ఆయన ప్రశ్నించారు.కేసీఆర్ పదేండ్లలో -మిగతా2లో

## ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

**గాంధీ పేరును తొలగించాలన్న కుట్ర**

**దీనిపై దేశవ్యాప్త ఆందోళనలకు దిగుతాం**

**కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



**తెలంగాణపత్రికప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ - జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు -మిగతా2లో

## బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

**బలమైన గాలులకు కుప్పకూలిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** బ్రెజిల్ బలమైన తుఫాను అతలాకుతలం చేసింది. బలమైన గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దక్షిణ బ్రెజిల్‌లోని రియో గ్రాండే డో సుల్ రాష్ట్రంలో గాలుల తీవ్రత అధికంగా ఉంది. ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో -మిగతా2లో





## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

**పట్టుబడ్డ వారిలో కీలక నేత చౌక్కారావు**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చౌక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. -2లో

## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు

**నరేగా రద్దుతో పేదల ఉపాధికి పెద్ద దెబ్బ**

**ఉద్యోగాలు ఇవ్వకుండా..ఉపాధి కూడా ఎత్తేస్తారా**

**కేంద్రం తీరుపై మండిపడ్డ విపక్షనేత రాహుల్**

**పార్లమెంట్ వరకు నిరసనలు తెలుపుతామని వెల్లడి**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించచమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని -2లో

## జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ జనవరి -2026 పరీక్షల షెడ్యూల్‌ను సంబంధిత అధికారులు విడుదల చేశారు. ఈ పరీక్షలు జనవరి 3 నుంచి జనవరి 20 వరకు ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మొత్తం 9 రోజుల్లో 15 సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండటంతో ప్రతి రోజూ రెండు సెషన్ల చొప్పున పరీక్షలు నిర్వహించనున్నారు. -2లో

## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

-మొదటి పేజీ తరువాయి: మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని టా-గ్గ్లను పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి

-మొదటి పేజీ తరువాయి: ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి

-మొదటి పేజీ తరువాయి: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

## కెసిఆర్ వచ్చినా..కెటిఆర్ పాదయాత్ర చేసినా ఏం లాభం

-మొదటి పేజీ తరువాయి: పాదయాత్ర చేస్తే కేటీఆర్‌కు ఈ విషయం అర్ధమవుతుందన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కేసీఆర్, కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ నిప్పులు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫారం ఇచ్చినా కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయారంటూ సందేహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తొలిసారి 171 ఓట్ల మెజార్టీతో గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారని.. కానీ తాను మొదటి సారి 14,561 ఓట్లతో విజయం సాధించానని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. తండ్రి చాటు బిడ్డగా కేటీఆర్ రాజకీయాల్లోకి వచ్చారని ఆయన వ్యంగ్యంగా పేర్కొన్నారు. తాను కష్టపడి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే కేసీఆర్ మనవడు అధికారిక కార్యక్రమాలకు హాజరయ్యారని.. కానీ రేవంత్ మనవడు ప్రయివేట్ కార్యక్రమానికి వచ్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు.. మూడు దశల్లో జరుగుతున్నాయి. రేపటితో అంటే డిసెంబర్ 17వ తేదీ మూడో దశతో ఈ ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. అయితే రెండు దశల్లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కొన్ని స్థానాలను గెలుచుకుంది. ఈ ఫలితాలు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నాయని కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. రోవైపు డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయలని హామీలు, తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జల వివాదాలు, ఏపీ ప్రభుత్వం చేపట్టనున్న పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్ట్ అంశం, తెలంగాణలో ప్రాజెక్ట్ అంశాలను కేసీఆర్ ప్రస్తావించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు తెలంగాణలో పాదయాత్ర చేపట్టనున్నట్లు కేటీఆర్ ఇప్పటికే ప్రకటించారు. కేటీఆర్ చేపట్టే ఈ యాత్ర వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరదంటూ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శిస్తున్న విషయం విదితమే.

## ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

-మొదటి పేజీ తరువాయి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ - జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ - బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర - రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100శాతం నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు

-మొదటి పేజీ తరువాయి: ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మాగాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు. కొత్త బిల్లు మహాత్మా గాంధీ ఆదర్శాలకు అవమానమని, నిరుద్యోగం ద్వారా భారత దేశ యువత భవిష్యత్తును నావనం చేసిన తర్వాత, మోడీ ప్రభుత్వం ఇప్పుడు గ్రామిన పేదల జీవనోపాధిని లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో తీసుకువచ్చింది.

### జనవరి 3 నుంచి టెట్ పరీక్షలు

-మొదటి పేజీ తరువాయి: సెషన్-ఎ పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి 11.30 గంటల వరకు కొనసాగుతుంది. సెషన్-ఎఎ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షలకు అభ్యర్థులు ముందుగానే హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని, పరీక్ష కేంద్రాలకు సమయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.

## ఉచిత బస్సుతో పెరిగిన ఆర్టీసీ ఆదాయం

-మొదటి పేజీ తరువాయి: మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి రాబడి పెరుగుతోందని తెలంగాణ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి అన్నారు. మంగళవారం భద్రాచలం ఆర్టీసీ డిపోను ఎండీ నాగిరెడ్డి సందర్శించారు. మొక్కలు నాటిన తరువాత బస్సులను పరిశీలించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజూ 10 వేల బస్సుల్లో 60 లక్షల మందిని తరలిస్తున్నామని, వీరిలో దాదాపు 45 లక్షల మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు 250 కోట్లకు పైగా మహిళలు ఉచిత ప్రయాణం చేసినట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు రూ.8,500 కోట్లు ఆదా అయ్యిందని అన్నారు. రెండేళ్లలో 2,500 కొత్త బస్సులు కొనుగోలు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 800కు పైగా ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయని తెలిపారు. మూడేళ్లలో హైదరాబాద్ వ్యాప్తంగా.. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులు తీసుకువస్తామని నాగిరెడ్డి తెలిపారు.

## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

-మొదటి పేజీ తరువాయి: రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

## బిఆర్ఎస్ పార్టీ సమావేశం 21కి వాయిదా

-మొదటి పేజీ తరువాయి: కృష్ణా, గోదావరి జలాల విషయంలో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నది. గోదావరి, కృష్ణ జలాలను కొల్లగొడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దోపిడీని అడ్డుకోవడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. ఈ క్రమంలో తెలంగాణ ప్రజల రైతాంగ సాగునీటి హకులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని బీఆర్ఎస్ భావిస్తున్నది. ఏపీ జలదోపిడీపై తెలంగాణ ప్రజా ఉద్యమాలు ఎలా చేపట్టాలనే అంశంపై పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి అధినేత కేసీఆర్ లోతుగా చర్చించనున్నారు.

## బ్రెజిల్‌లో తుఫాన్ బీభత్సం

-మొదటి పేజీ తరువాయి: ఈ గాలుల తీవ్రతకు మెట్రోపాలిటన్ ప్రాంతంలోని పోర్టో అలెగ్రే సమీపంలో గల గువైబా నగరంలో ఉన్న స్టాట్యూ అఫ్ లిబర్టీ విగ్రహం ఒక్కసారిగా నేలకూలిపోయింది.దాదాపు 24 మీటర్ల పొడవున్న ఈ విగ్రహం హవాన్ రిటైల్ దుకాణంలోని పార్కింగ్ ప్రాంతంలో ఏర్పాటు చేశారు. అయితే, బలమైన గాలులకు అది ఒక్కసారిగా కూలి పార్కింగ్ ప్లేస్‌లో పడిపోయింది. అదృష్టవశాత్తూ ఆ సమయంలో అక్కడ ప్రజలు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విగ్రహం కూలుతున్న దృష్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక తుఫాన్ సమయంలో గాలి వేగం గంటకు 90 కిలోమీటర్లకు మించి నమోదైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. మెట్రోపాలిటన్ ప్రాంతమంతా తీవ్రమైన వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి.

## పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

-మొదటి పేజీ తరువాయి: పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అన్నా సాగర్ లో స్వతంత్ర అభ్యర్థి ఘన విజయం

**-అన్నాసాగర్ గ్రామ సర్పంచ్ సింగూరి మల్లేశ్వరి విజయ్ కుమార్**

**తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం ( డిసెంబర్16 )**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని అన్న సాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి, సింగూరి మల్లేశ్వరి, విజయ్ కుమార్ ప్రత్యర్థి (కాంగ్రెస్)అభ్యర్థి పైన 160 ఓట్ల మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందర్భంగా సింగూరి మల్లేశ్వరి మాట్లాడుతూ..గ్రామ ప్రజలు నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన వాటి నుండి నా విన్నంటూ ఉండి గెలుపు దిశగా కృషి చేసిన అక్క చెల్లెలకు అన్నదమ్ములకు కార్యకర్తలకు గ్రామ పెద్దలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు మల్లేశ్వరి విజయ్ కుమార్ సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధి దిశగా కొనసాగిస్తామని.. మాపై నమ్మకం ఉంచి ఈ విజయాన్ని కట్టబెట్టిన దానికి వమ్ము చేసుకోమని,, ఈ ఐదేళ్లలో అన్న సాగర్ గ్రామాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ప్రత్యేక నిధులతో పాటు గ్రామాన్ని అభివృద్ధి తో పాటు ఆదర్శవంత గ్రామంలో సర్పంచ్ సింగూరి మల్లేశ్వరి అన్నారు.

## గుడిబండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గా జయ సింహారెడ్డి ఏకగ్రీవం

**కోదాడ : డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)**



గ్రామపంచాయతీ ఎన్నికలలో రెండో వార్డ్ లో విజయం సాధించిన ఇర్ల జయసింహారెడ్డిని ఏకగ్రీవంగా గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారుల సమక్షంలో వార్డు నెంబర్లు జయ సింహారెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుడిబండ గ్రామం పంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన మందుల నాగయ్య కోదాడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల నర్సింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జయసింహా రెడ్డి మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ తో పాలకవర్గంతో కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు గ్రామంలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పాలకవర్గంతో మాట్లాడి పరిష్కరిస్తానని తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి వద్ద గ్రామ అభివృద్ధికై నిధులు తీసుకువచ్చేందుకు అందరితో కలిసి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి రఫీ, వంక వెంకట్ రెడ్డి, కుకడపు ఖాజా, పులి వంశీ, భూక్య సక్రు, పులిరాజా రావు, సోంపంగు శ్రీను, పులి శ్రీను, తదితరులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి తన లక్ష్యం

**-రియల్ శ్రీమంతుడు తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి**

**కామారెడ్డి, డిసెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా బిబిపేట దోమకొండ మండలాల్లో నూతనంగా గెలిపించిన సర్పంచుల వార్డు మెంబర్లను వ్యాపారవేత్త విద్యావేత్త మండలం జనగామ గ్రామానికి చెందిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఘనంగా శాలువాలు పోగులతో సన్మానించారు. గ్రామాలలో మౌలిక సమస్యలు పరిష్కరించేందుకు అందరు సర్పంచులు వార్డు సభ్యులు కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. చిన్న గ్రామపంచాయతీలకు లక్ష రూపాయల ఫార్నించరు పెద్ద గ్రామపంచాయతీలకు 2 లక్షల ఫర్నిచర్ తన సొంత నిధులతో అందజేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. గ్రామాలు అభివృద్ధి చెంతనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అదే నినాదంతో తాను ముందుకు వెళ్తున్నామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ బీబీపేట ఇతర జిల్లా సిరిసిల్లకు చెందిన గ్రామాలకు చెందిన సర్పంచులు సైతం సన్మాన కార్యక్రమం లో పాల్గొన్నారు. చెప్పింది చేయడమే తనకు తెలుసు అని అదే పద్ధతిలో ఎప్పుడు తాను ఉంటానని తన నమ్ముకున్న వారికి మోసం చేయకుండా చెప్పింది చేయడమే చేస్తూ ముందుకు సాగడం తనకు అలవాటని ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి గేయంగా కొత్త సర్పంచులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్లు ముందుకు సాగాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల సర్పంచులు వార్డు సభ్యులు నాయకులు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిజెపి బలపరిచి గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు పార్టీ తరుపున ఘన సన్మానం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక )**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచి గెలిచిన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి అధ్యక్షతన కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్, మానకొండూర్ మండల ఇంచార్జ్ గుగ్గిళ్లపు రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇద్దరు సర్పంచులు, ఇద్దరు ఉపసర్పంచులు పలువురు వార్డు సభ్యులుగా గెలవడం శుభపరిణామం అన్నారు. పల్లె పట్టణం అంటూ తేడా లేకుండా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మరియు కేంద్ర సహాయ మాత్యులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనుల మూలంగానే ప్రతి గ్రామంలో బిజెపి పార్టీ బలపడిందన్నారు.బిజెపి ని నమ్మి మా పార్టీ నాయకుల గెలుపుకు సహకరించిన ప్రజలకు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గెలిచిన చోట ఇచ్చిన హామీ లను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపారు.భవిష్యత్ పూర్తిగా బిజెపిదే నని రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చెయ్యడం ఖాయమని అన్నారు.మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త ఇలాగే కష్టపడి రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చెయ్యడానికి శాయశక్తుల కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెళ్లేడ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఆడెపు రజిత విజయ్, పోచంపల్లి గ్రామ సర్పంచ్ అంబటి స్వామి, లక్ష్మీపూర్ ఉపసర్పంచ్ మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు వార్డు సభ్యులు అప్పని తిరుపతి, మానకొండూర్ గ్రామ వార్డు సభ్యులు బీజేవైఎం మండల అధ్యక్షులు బాషబోయిన ప్రదీప్ యాదవ్, శంషాబాద్ గ్రామ వార్డు సభ్యులు గడ్డి శ్రీకాంత్,కెళ్లేడ వార్డు సభ్యులు దాసరి అంజలి చంద్రయ్య, భైరగోని అనిల్, ఎరుకొండ పవన్, మాతంగి రాజు.అన్నారం గ్రామ వార్డు సభ్యులు మండల SC మోర్చా అధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, సీనియర్ నాయకులు వంగళ ఆంజనేయులు, సొన్నాకుల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, రాజగోపాల్ రెడ్డి,ఆడెపు విజయ్,రావుల తిరుపతి, పూసల సాయి కుమార్, కొండ్ర సురేష్, కొండ్ర వరప్రసాద్,పొలం త్యాగరాజు, దాసరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో చిరుత సంచారం

**-ఆందోళన గురవుతున్న రైతులు ప్రజలు**

**కామారెడ్డి, డిసెంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లామాచారెడ్డి బిబిపేట దోమకొండ మండలాల పరిధిలో ఒక చిరుత రెండు రోజులుగా సెంచరీస్తూ ఆయా గ్రామాల ప్రజలను రైతులను భయభ్రాంతులను గురిచేస్తుంది. ఈ చిరుత పులి తొలత అంబారిపేటలో ఒక రెండు గేదెలపై దాడి చేసి కొరికిపారేసింది అనంతరం పరిధిపేటలో ఒక బర్రె ను కోరికేసింది మంగళవారం సంగమేశ్వర్ లో ఒక లేగ దూడను కొరికిపడేసింది మళ్లీ ఈ చుట్టూ ప్రాంతంలోనే తిరుగుతూ పశువులనే టార్గెట్గా చేస్తూ కొరికేస్తూ రక్తాన్ని పీల్చి వదిలేసి వెళుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు ఫారెస్ట్ అధికారులు కెమెరా లు ఏర్పాటు చేసి చిరుత కదలికలను గమనిస్తున్నారు పాదాల ముద్రలను సైతం పరిశీలిస్తూ రైతులను ప్రజలకు జాగ్రత్తగా ఉండాలని సింగిల్ గా ఎవరు వ్యవసాయ బావలకు పనులకు వెళ్ళవద్దని హెచ్చరిస్తున్నారు. పెద్దపులి సంచరించిన ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు అటవీ ప్రాంతంలో ట్రాక్ కెమెరాలు ఏర్పాటు చేశారు. ట్రాక్ కెమెరాలో పెద్దపులి కదలికలు స్పష్టంగా రికార్డు అయినట్లు తెలుస్తోంది. దీంతో ఈ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు.

**ఆందోళనలో స్థానికులు..**

పెద్దపులి సంచారంతో పశువుల కాపరులు, వ్యవసాయ పనులు చేసుకునే వారు పొలాల వైపు వెళ్లడానికి భయపడిపోతున్నారు. రాత్రివేళల్లో ఒంటరిగా బయటకు రావొద్దని ఫారెస్ట్ అధికారులు హెచ్చరించారు. గత జులై నెలలో రెడ్డిపేట తండా శివారులో పెద్దపులి సంచారం కలకలం రేపింది. పెద్దపులిపై విషప్రయోగం చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ముగ్గురిని అరెస్టు చేసి జైలుకు కూడా తరలించారు. చిరుత పులి చుక్కాపూర్ అటవీ ప్రాంతం నుండి వాడి మీదుగా పరిధిపేట అంబర్పేట వ్యవసాయ భూములతో పాటు మాందాపూర్ సంగమేశ్వర్ ప్రాంతాలలో సెంచరిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించిన ఆధారాల ప్రకారం తెలుస్తుంది. ఉభయ జిల్లాల అటవీశాఖ అధికారులు ఆపరేషన్ టైగర్ I పేరిట పెద్దపులి కోసం జల్లెడ పట్టినా దాని జాడ కనిపించలేదు. కాగా, పెద్దపులి క్షేమంగా వేరే ప్రాంతానికి చేరి ఉంటుందని తేలడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. మళ్లీ ఐదు నెలల తర్వాత పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది.

## భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

**-ఎస్ ఇటిక్యాల గ్రామ సర్పంచ్ స్వప్న సురేందర్ గౌడ్**

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 16**



సంగారెడ్డి జిల్లా : పుల్కల్ మండల పరిధిలోని ఎస్, ఇటిక్యాల, గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, స్వప్న సురేందర్ గౌడ్, ప్రత్యర్థి (బిఆర్ఎస్)అభ్యర్థి పైన 579 ఓట్ల మెజారిటీతో గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నేను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేషిన నాటినుండి,నావెన్నుతట్టి, నా వెన్నంటే ఉండి, నన్ను, మన పార్టీ వార్డు మెంబర్లను, గెలిపించిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ముఖ్యంగా గ్రామంలోని యూత్,పార్టీ కార్యకర్తల, సహకారంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజలందరికీ, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ..

## క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని మంగళవారం నియోజకవర్గం నాయకులు, ప్రజలు వారి సమస్యలను మాజీ ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం క్షత్రియ పాట్కర్ ఖత్రి సమాజ్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, కూన రాఘవేందర్ గౌడ్, మోటే శ్రీనివాస్, షాకీర్, తోకల శ్రీను, రవీందర్, శంకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, భద్రప్ప, మక్బుల్ బాయ్, వెంకట్ రెడ్డి గార్లతో పాటు పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## “ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సర్పంచ్ దంపతులు!



**సదాశివనగర్, డిసెంబర్16(తెలంగాణ పత్రిక):**

సదాశివనగర్ మండలం వజ్జెపల్లితండా జగదాంబమాత,సేవాలాల్ మహారాజ్,రామారావు మహారాజ్ ఆలయంలో సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాలో 101 కొబ్బరికాయల మొక్కలు చెల్లించుకున్నారు.అనంతరం తండాలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం మాట్లాడుతూ జగదంబమాత,సేవాలాల్ మహారాజ్ అనుగ్రహంతో తండా ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి,నాయకులు మంగ్యానాయక్,గంగారాం నాయక్,దశరథ్,దూమ,లాల్ సింగ్,శంకర్ నాయక్,వెంకట్ రావు,దినేష్,రాహుల్,మదన్,రోషన్,రాములు తదితరులు ఉన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దయతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16:**



పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మున్సిపాలిటీ జంగంపేట లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆలయ వార్షికోత్సవ ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష?. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ వారి ఆలయ వార్షిక కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ ఉప సర్పంచులు శంకరప్ప, గోవర్ధన్ రెడ్డి, దుండిగల్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు వెంకట్ రెడ్డి, దుర్గయ్య, శ్రీశైలం, మల్లేష్, రవికుమార్, ఆలయ అర్చకులు శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ పల్లి గ్రామాభివృద్ధికి నిరంతరం పని చేస్తా

**-హన్మకొండ లో ఎమ్మెల్యే జీఎస్సార్ కలిసిన గ్రామ సర్పంచ్ లింగంపల్లి పద్మ – తిరుపతి**

**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్, 16)**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం గ ణేష్ పల్లి గ్రామ నూతన సర్పంచ్ లింగం పల్లి పద్మ-తిరుపతి హన్మకొండ లోని ఎం ఎల్ ఏ గండ్ర సత్య నారాయణ రావు స్వగృహం లో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కు ఎం ఎల్ ఏ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గణేష్ పల్లి గ్రామాభివృద్ధికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో నిరంతరం పని చేస్తానని గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి కృషి చేస్తానని, తనను గెలిపించిన గణేష్ పల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

## క్షయ వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా ఉప వైద్యాధికారి డా ఎన్ శ్రీనివాస్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16



మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనుమానితులకు క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై రోగులకు పరీక్షలు జరిపారు. ఈ సందరరేగా మాట్లాడుతూ క్షయ మహమ్మారి వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని,వ్యాధి నిర్ధారణ కోసం జిల్లాకు మొబైల్ యూనిట్ ఎక్స్ రే వచ్చిందని,అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.క్షయ వ్యాధి మందులు అన్ని కేంద్రాలలో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, సరియైన పద్ధతిలో మందులు వాడితే ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా ఎన్ శ్రీనివాస్,డా స్రవంతి,ఏఎంఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో పెగడపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన రచన సుదర్శన్ ను అబ్బ గోని గంగాధర్ గౌడ్. అబ్బ గోనినాగరాజ్ మర్యాదపూర్వకంగా వెళ్లి సన్మానించడం జరిగింది

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. డిసెంబర్ 16.



నిజాంబాద్ జిల్ల బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామ సర్పంచ్ గా మద్దిరచన సుదర్శన్ గెలవడం తో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు పెగడపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన రచన సుదర్శన్ తన గ్రామ అభివ ృద్ధి కోసం పాటుపడతానని సిసి రోడ్లు డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన గ్రామ ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది రచన సుదర్శన్ గెలవడంతో ఆయనను కలవడానికి వెళ్లినా సా టాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అబ్బ గోని గంగాధర్ గౌడ్. అబ్బో నీ నాగరాజు గౌడ్ గెలిచిన సర్పంచ్ కు శాలువతో సన్మానించి పూలదండ వేసి సత్కరించడం జరిగింది తనకు వెన్నంటే ఇప్పుడు ఉంటానని తర్వాత కలిసిన గంగాధర్ గౌడ్ నాగరాజు గౌడ్ ఆయనను కలిసి మాట్లాడడం జరిగింది

## మూడవ విడత పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్యలి**

సంగారెడ్డి, డిసెంబర్ 16 ,,(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...



జిల్లాలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మూడవ విడతలో జిల్లాలోని కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, న్యాల్కల్, సిర్గాపూర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. ఈ మండలాల్లోని 234 సర్పంచ్ స్థానాలకు గాను 27 స్థానాలు ఏకగ్రీవం కాగా, మిగిలిన 207 సర్పంచ్ స్థానాలకు పోలింగ్ జరుగనుంది. అలాగే 1960 వార్డు మెంబర్ స్థానాలకు గాను 422 వార్డులు ఏకగ్రీవం కాగా, ఒక వార్డులో సింగిల్ నామినేషన్ అభ్యర్థి ఉపసంహరణ చేసుకున్న కారణంగా 1537 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న 8 మండలాల్లో మొత్తం 2,25,483 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,13,019 మంది పురుషులు, 1,12,456 మంది మహిళలు, 8 మంది ఇతరులు ఉన్నారని ఆమె వివరించారు. పోలింగ్ నిర్వహణకు గాను 1769 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు 2477 మంది పోలింగ్ అధికారులు (%ూ%లు), 2762 మంది ఓపిఓ లు, 8 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు, 351 పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వివరాలు:**

కల్హేర్ మండలం -- కల్హేర్ జడ్‌పీహెచ్ఎస్
కంగ్టి మండలం -- తెలంగాణ ట్రైబల్ వెలేరే రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కళాశాల
మనూర్ మండలం -- జడ్‌పీహెచ్ హైస్కూల్
నాగల్ గిద్ద మండలం -- జిల్లా పరిషత్ హై స్కూల్
నారాయణఖేడ్ -- ప్రభుత్వ డిగ్రీ కళాశాల
నిజాంపేట్ మండలం-- నిజాంపేట్ జడ్‌పీహెచ్ఎస్
సిర్గాపూర్ మండలం -- ఎంపీడీవో కార్యాలయం
న్యాల్కల్ మండలం -- ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు రైతు వేదికలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిరభయంగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, పారదర్శక ఎన్నికలకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

# మూడవ విడత ఎన్నికలకు సర్వం సిద్ధం

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి,డిసెంబర్16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన. 2వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా రేపు బుధవారం 17వ తేదీన నిర్వహించే మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు సిబ్బందితో పాటు ఎన్నికల సామాగ్రి బస్సుల ద్వారా తరలించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ సందరరేగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. విధులు నిర్వహించే అధికారులు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని , ఏమైన సమస్యలు ఎదురైతే తక్షణమే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు. బాన్సువాడ నియోజకవర్గం లోని బాన్సువాడ మండలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బిచ్కుంద మండలం, జుక్కల్ మండలాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఎన్నికల అధికారులు, సిబ్బంది తమకు ఇచ్చిన



పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో చూసుకోవాలని, ఆయా గ్రామ పంచాయతీ లలోని పోలింగ్ స్టేషన్లకు చేరుకున్న తర్వాత పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీలించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని సరిచూసుకోవాలి, పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ఎన్నికల



సిబ్బంది తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, సీఈఓ చందర్ ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మూడవ విడత సర్పంచ్ ఎన్నికకు భారీ బందోబస్తు

**-విధుల్లో 853 మంది పోలీసులు.**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16

జగిత్యాల జిల్లాలో జరగనున్న మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూట్ మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.మూడవ విడతకి సంబంధించి జిల్లాలో బుగ్గారం, ధర్మపురి,ఎండపల్లి, గొల్లపల్లి, పెగడపల్లి,వెల్గటూర్ మండలాలలో మొత్తం 119 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని,45 రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ,స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,ఎస్సైలతో మొత్తం 853 మంది పోలీసు అధికారులచే ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు అన్నిరకాల పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అదికారులకు ,సిబ్బందికి దిశానిర్దేశం చేశామని,పౌరుల స్వేఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటు ను స్వేఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు . ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్,పోలింగ్ బూత్ లోనికి తీసుకువెళ్లరాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే



చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కాగా అమలు చేస్తామన్నారు.ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని కావున విజయోత్సవ ర్యాలీలు, బాణసంచాలు కాల్చడం,బైక్ ర్యాలీలు,డీజేలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం నిషేధం అన్నారు.

# చివరి దఫా పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**

**-జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన.**

హుజురాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

మూడవ(చివరి)విడతలో నిర్వహించనున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో 17న చివరి విడత పోలింగ్ జరగనుంది. జమ్మికుంట, ఇల్లందకుంట, హుజురాబాద్, వీణవంక, వి.సైదాపూర్ మండలాల్లోని గ్రామపంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది.హుజురాబాద్ మండలానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, జమ్మికుంట మండలానికి సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఇల్లందకుంట మండలానికి సంబంధించి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఫంక్షన్ హాల్ లో



డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ?ంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ



నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు జిల్లాకేంద్రానికి నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. చివరి దశ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ రమేష్ బాబు, జమ్మికుంట ఎమ్మార్వో వెంకటరెడ్డి ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మెచ్చాను మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా గెలిచిన బిఆర్ఎస్సర్పంచ్లు

తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 16

అశ్వారావుపేట మండలంలో బిఆర్ఎస్తమ సత్తా చాటింది. అధికారంలో లేకపోయినా బెదిరింపులు,దౌర్జన్యాలను ఎదుర్కొని మండలంలోనీ 7 పంచాయతీల్లో గులాబీ జెండా ఎగిరింది. నూతనంగా గెలిచిన అనంతారం, వేదాంతపురం, కేసప్పగూడెం, దిబ్బగూడెం, జమ్మి గూడెం, అచ్యుతాపురం సర్పంచ్లు, ఉప సర్పంచ్లు మరియు వార్డు మెంబర్లు ఈరోజు అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు ని దమ్మపేట (మండలం), తాటిసుబ్బన్నగూడెం(గ్రామం)లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందరరేగా మెచ్చా గెలిచిన వారికి శు భాకాంక్షలు తెలియజేసి వారి గెలుపుకోసం కష్టపడి పనిచేసిన నాయకులను మరియు కార్యకర్తలను అభినందించారు.. ఈ కార్యక్రమంలో



మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరింపు.
-పార్టీ చిహ్నాలు, గుంపులు గుమికూడింపులు పూర్తిగా నిషేధం.
-పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం
-కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధి సీపీ గౌష్ ఆలం.

హుజురాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవదశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనే సిబ్బందితో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**

మూడవదశ మండలాలు (5):కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని వీణవంక , ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్, వి. సైదాపూర్ ఐదు మండలాల పరిధి. గ్రామ పంచాయతీలు: 111

మొత్తం పోలింగ్ కేంద్రాలు 1034. ప్రతీ మండలానికి ఒక ఏసీపీ అధికారిని కేటాయించామని, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ఎక్కువ పోలింగ్ కేంద్రాలు గల మండలాలలో ఇద్దరు ఏసీపీ లను సైతం కేటాయించామని తెలిపారు. గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు





పార్టీ, ప్రతి మార్గంలో రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు. పోలింగ్ కేంద్రం నిబంధనలు: పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపులు గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:**

మూడవ విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 877 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 20 ఇన్స్పెక్టర్లు, 39 ఎస్సైలు, 40 ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్స్, 460 కానిస్టేబుళ్ళు, 35 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 178హోంగార్డ్స్ తో 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులతో పాటుగా అదనంగా ఈ విడతలో ఎన్.సీ.సీ. సభ్యులను కూడా వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. కమ్యూనికేషన్ & నిఘా సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను



ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:**

ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు. సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సర్పంచ్ లకు అండగా ఉండి అభివృద్ధికి నిధులు కేటాయిస్తాను

-సర్పంచులకు సన్మాన సభలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16

జగిత్యాల జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు,వార్డు సభ్యులకు అభినందన సభ ఏర్పాటు చేశారు.జిల్లాల్లోని వివిధ గ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.ఈ సందరరేగా సర్పంచులు, వార్డు సభ్యులను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఘనంగా సన్మానించారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మంత్రిగా అన్ని విధాలుగా సర్పంచులకు అండగా నిలుస్తాను అని,నిధుల విషయంలో సర్పంచులు ఆందోళన చెందవద్దు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరుగదు,ప్రజల మధ్య ఉన్న వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది,నిధుల కేటాయింపులో, అభివృద్ధిలో అండగా నిలుస్తానని భరోసా ఇచ్చారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సత్తా చాటారు.రేవంత్ రెడ్డి పాలనలో అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారు.జగిత్యాల లో మాత్రం ఎవ్వరు గెలిచిన పర్వాలేదు,కానీ ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులు గెలవొద్దని పార్టీ లోకి మద్యలో వచ్చిన వారు అడ్డుకున్నారు. తనను కలిస్తేనే అభివృద్ధి జరుగుతుంది అనీ బెదిరిస్తున్నారు. అభివృద్ధి మీ దగ్గర కాదు ప్రభుత్వం వద్ద ఉంది.నిధులు కేటాయించి, అభివృద్ధి చేసేది ప్రభుత్వం అని అన్నారు.ఎమ్మెల్యే గా ఓడినా రేవంత్ రెడ్డి సహకారం తో మూడు నెలల్లో 30 కోట్లు నిధులు తీసుకువచ్చిన, 10 కోట్లు ఉపాధి హామీ నిధులు,10 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు,10 కోట్లు నియోజక వర్గ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నిధులు వచ్చేవి.మా హక్కులు కాజేసి నిధులు తన అనుచరులు బీఆర్ఎస్ నాయకులకు కేటాయిస్తున్నారు అని ఆరోపించారు. పదేళ్లు కాంగ్రెస్ పార్టీ జెండా పట్టుకొని కష్టపడిన వారికి మంత్రి లక్ష్మణ్ కుమార్ అండగా నిలుస్తారని భావిస్తున్న అని అన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా అంగడి చిట్టి రద్దు చేయించిన.నీ స్వార్థం



కోసం నీ కడుపు నింపు కోవడం కోసం కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చి పేదవాళ్ళ పొట్ట కొట్టడం సరికాదనీ జీవన్ రెడ్డి తెలిపారు.పదేళ్లు జెండా మోసిన వారికే హక్కు ఉంటది,పార్టీ లోకి మధ్యలో వచ్చినోళ్ళు అడ్డం వస్తే సహించేది లేదు.పార్టీ నాయకుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలవాలి అని లక్ష్మన్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు.పదేళ్లు కష్టపడిన కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కష్టాలు పడుతున్నాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి అని ఈ సందరరేగా కార్యకర్తలు,మాజీ మంత్రి ఆడ్లూరి లక్ష్మన్ కి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బోధన్ మున్సిపల్ కీ కొత్తగా 15. చెత్త ఆటోలను ఇనామిగ్రే నేషన్ చేయడం జరిగింది

, తెలంగాణ పత్రిక బోధన్ మండలం. డిసెంబర్ 16.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ మున్సిపల్ లో కొత్తగా వచ్చిన 15. చెత్తఆటో ట్రాలీలను బోధన్ ప్రభుత్వ సలహాదారుడు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇనామిగ్రేషన్ చేయడం జరిగింది ఇంటి పన్నులు కూడా ఎప్పటికప్పుడు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ సూచించారు బోధన్ పట్టణంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలని ఎమ్మెల్యే అధికారులతో సూచించారు. ఎమ్మెల్యే వెంట మాజీ మాజీ చైర్మన్



ఎల్లయ్య మరియు శరత్ రెడ్డి తహర్ బి న్ హుందాన్ బోధన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



నాగేశ్వరరావు ఇతర నాయకులు ఆయన వెంట ఉన్నారు

## అఖండ సినిమా నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డిని కలిసిన

-తాళ్లఖమ్మంపహడ్ గ్రామ సర్పంచ్ మండవ వీరాంజనేయులు
-ఉపసర్పంచ్ మిర్యాల శ్రీధర్ రెడ్డి

తెలంగాణ పత్రిక, సూర్యాపేట డిసెంబర్ 16



అఖండ సినీమా నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డిని సూర్యాపేట మండల పరిధిలోని తాళ్ళఖమ్మంపహడ్ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మండవ వీరాంజనేయులు, ఉపసర్పంచ్ మిరియాల శ్రీధర్ రెడ్డి తో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో సర్పంచ్ గా గెలుపొందిన మండవ వీరాంజనేయులు, ఉప సర్పంచ్ మిర్యాల శ్రీధర్ రెడ్డిని సినీ నిర్మాత రవీందర్ రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని, నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ కలిసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని మిర్యాల రవీందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల జానకి రెడ్డి, సైదులు, శ్రీనివాస్, గుడిపూడి రాము, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో సంస్థ SEM సెంటర్ సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక).

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామంలో ఎన్జీవో సంస్థ SEM సెంటర్ సూపర్ మార్కెట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ విజయ్ కుమార్ హాజరై, రిబ్బన్ కట్ చేసి ,ప్రారంభించారు....అనంతరం,బిఎన్జీవో సంస్థ SEM సెంటర్ సూపర్ మార్కెట్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సిద్ధప్ప, మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, dr మహేంద్ర, వీరేష్ నాయుడు, ఆంజనేయులు, కంసలి హరిక ృష?, సద్దాం హుస్సేన్, పరమేశ్ ఆచారి, ఆరగిద్ద ఎక్స్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

## నూతన సీఐ సంజీవ్ కలిసి శాలువాతో సన్మానించిన సిఐటీయు నాయకులు

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 16తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం రూరల్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గ నియమితులైన సంజీవ ను శంషాబాద్ సిఐటీయు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు జగ్గల సామ్యూల్ విజయ్ ఏపూరి పవన్ డివైఎఫ్ఐ నాయకులు మైలారం ప్రవీణ్ కుమార్,శేఖర్, నాయకురాలు గిరిజ, లత, స్వప్న, పాల్గొన్నారు.ప్రజా సమస్యలు చట్ట పరిరక్షణకు సంబంధించిన అంశాలపై సి ఐ సంజీవతో చర్చ జరిపారు. ప్రజల భద్రతను కాపాడటం శాంతియుత వాతావరణాన్ని కొనసాగించడం కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలపై సీఐ సంజీవ వివరించారు.ద

## నాగే పూర్ సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి అబ్బగోని లక్ష్మీనారాయణ గౌడ్ ను అబ్బగోని గంగాధర్ గౌడ్ అబ్బగోని నాగరాజు గౌడ్ మర్యాదపూర్వకంగా వెళ్లి సన్మానించడం

తెలంగాణ పత్రిక బోధన్. డిసెంబర్. 16.



నిజాంబాద్ జిల్లా నవి పేట్ మండలంలోని నాగే పూర్ గ్రామపంచాయతీ నుంచి సర్పంచ్ గా గెలిచిన అభ్యర్థి. అబ్బ గో నీ లక్ష్మీనారాయణ గౌడ్ గెలవడంతో తన గ్రామ ప్రజలు తన గ్రామంలో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలు మరియు ఇతర సమస్య ఏది ఉన్న ప్రజల పక్షాన ఉండి తమ గ్రామ నీ అభివృద్ధి చేస్తానని శాంతిభద్రపురం కలుపుకొని పోవటంలో తన వంతు పాత్ర పోషిస్తానని ఆయన ప్రజలకు చెప్పడం జరిగింది గెలిచిన లక్ష్మీనారాయణ అభ్యర్థిని. అబ్బ గో నీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ గౌడ్ అబ్బ గోని నాగరాజు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి పూలదండలు వేయడం జరిగింది

## టీవీ9 రజినీకాంత్ తండ్రి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



టీవీ9 మేనేజింగ్ ఎడిటర్ వెల్లలచెరువు రజినీకాంత్ తండ్రి సాంబశివరావు మ ృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. సాంబశివరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడికి ప్రార్థిస్తూ..ఈ విషాద సమయంలో రజినీకాంత్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## డాక్టర్ ఎస్ ఎస్ రావు పరీక్షలో జయ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం.

-కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 10 ర్యాంకులు సాధించి సత్తా చాటిన కోదాడ జయ స్కూల్ విద్యార్థులు
-కరస్పాండెంట్ జయ వేణుగోపాల్

కోదాడ : డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



ఐఐటి ఫౌండేషన్ కు కొలమానంగా పరిగణించబడుతున్న డాక్టర్ ఎస్ఎస్ రావు అవార్డు కౌన్సిల్ 35వ సైన్స్ టాయిలెట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో కోదాడ జయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు తెలంగాణలో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా 10 ర్యాంకులు సాధించి సత్తా చాటాలని స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందరరేగా అర్హత సాధించిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు టి. వర్షిని, ఏ. లిఖిత, ఎం. తూర్పిక, ఎస్.కె మిన్హాజ్,టి. నేహా, ఎస్.కె అష్రఫ్, పదో తరగతి విద్యార్థులు ఎస్.కె. అబ్దుల్ ముసావిర్, ఎస్. సోమ సాకేత్, జి. లలితా దీత్య, పి వికాస్ లను అభినందించారు. ఈ సందరరేగా అర్హత సాధించడానికి విద్యార్థులకు క ృషిచేసిన అధ్యాపక బ ృందాన్ని కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మరియు డైరెక్టర్ జె .పద్మ, బి. జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు లను అభినందించారు. ఈ సందరరేగా కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ. తమ యొక్క అత్యుత్తమ ప్రోగ్రాం ద్వారా తమ విద్యార్థుల భవిష్యత్తులో ప్రతిష్టాత్మక ఐఐటీలలో కూడా ప్రవేశాలు సాధించగలరని అలాగే తమపై విశ్వాసాన్ని ఉంచి అన్ని విధాల సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వేములకొండ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎస్.కె రసూల్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబరు 16.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో గ్రామ సర్పంచి ఏర్పుల వెంకటేశంను సాధారణంగా కలిసి శాలువాతో సన్మానం చేసిన వలిగొండ మండలం మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకులు ఇబ్రహీం పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుంచే వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలి

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట డిసెంబర్ 16

విద్యార్థి దశ నుంచే వ్యవసాయం పై అవగాహన పెంచుకోవాలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం వ్యవసాయ మార్కెట్ యార్డును SLS స్కాలర్స్ స్కూల్ విద్యార్థులు సందర్శించిన సందరరేగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పంటల కొనుగోలు విధానం, నాణ్యత పరీక్షలు, తేమ శాతం కొలవడం వంటివి చూసి నేర్చుకోవాలని రైతులు తమ పంటలను ఎలా అమ్ముకుంటారు, ప్రభుత్వం అందించే సౌకర్యాలు ఎలా ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి యం.డి. ఫసియోద్దీన్(ముక్రం), మార్కెట్ సిబ్బంది ఖాసీం, తదితరులు పాల్గొన్నారు.
లితెలంగాణ పత్రిక ,సూర్యాపేట, డిసెంబర్ 16.

## చలి ప్రభావం దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్



తెలంగాణ పత్రిక ,సూర్యాపేట డిసెంబర్ 16

రాబోయే రెండు, మూడు రోజుల పాటు రాష్ట్రంలో కోల్డ్ వేవ్స్ ఉంటాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని కారణంగా జిల్లా వ్యాప్తంగా తీవ్ర చలి, పొగమంచు ఏర్పడే అవకాశం ఉన్నది కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపారు. జిల్లాల్లో దట్టమైన పొగమంచు, కోల్డ్ వేవ్ ద ృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉదయపు సమయాల్లో హైవేలపై ప్రయాణించే వారు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరారు. తెల్లవారుజామున ప్రయాణాలు చేయడం వాయిదా వేసుకోవడం మంచిది సూచించారు. వాహనాలు మంచి లైటింగ్ కడిషన్ ఉండాలని అన్నారు, ఇండికేటర్స్ ఉపయోగించాలి, రోడ్డుపై ఒక వరసలో వెళ్ళాలి అని కోరారు. తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, పాటలు మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయొద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా అనుసరించాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షితంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# అక్రమ నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌తో ప్రధాన రహదారి దుస్థితి, రెండేళ్లుగా కొనసాగుతున్న మాఫియా జీహెచ్ఎంసీ దాడి ట్రాక్టర్లు సీజ్..






రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక)

పాపి రెడ్డి కాలనీ నుంచి స్ప్రింగ్ వ్యాలీ, కాంతి వనం, ప్రేమ్ నగర్, గచ్చిబౌలి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గత రెండు సంవత్సరాలుగా అనుమతులు లేకుండా నిర్మాణ వ్యర్థాలను విచ్చలవిడిగా డంపింగ్ చేస్తూ డంపింగ్ మాఫియా ప్రజల జీవన భద్రతను ప్రమాదంలోకి నెట్టింది. ప్రధాన మార్గం పూర్తిగా అస్తవ్యస్తంగా మారి గుంతలమయంగా మారడంతో నిత్యం వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి మీదుగా రోజుకు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక నివాసితులు ఈ మార్గాన్ని విస్త ృతంగా ఉపయోగిస్తారు. అయితే అక్రమంగా పడేసిన నిర్మాణ వ్యర్థాలు, మట్టి గుట్టల కారణంగా వాహనాలు దారి మళ్లించుకోవాల్సి వస్తోంది. పలుమార్లు చిన్నపాటి ప్రమాదాలు జరిగినా అధికారుల ద ృష్టికి రాకపోవడం విమర్శలకు దారితీసింది. రాత్రివేళ ప్రమాదకరంగా మారిన రహదారి,రాత్రి వేళల్లో సరైన వీధి దీపాలు లేకపోవడంతో గుంతలు కనిపించక ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్న ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం వెంటాడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పత్రికా విలేకరి ఫిర్యాదుతో కదిలిన యంత్రాంగం**

ఈ సమస్యను గుర్తించిన తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ రాజా రవి ప్రజాప్రయోజనాన్ని ద ృష్టిలో ఉంచుకొని జీహెచ్ఎంసీ అధికారులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే జీహెచ్ఎంసీ సర్కిల్ 20, ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్పందించి, తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా నిర్మాణ వ్యర్థాలు పడేయడం చూసి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇంతకాలంగా అక్రమ డంపింగ్ జరుగుతున్నా కిందిస్థాయి శానిటేషన్ సిబ్బంది, ఫీల్డ్ అధికారులు ఎందుకు స్పందించలేదని తీవ్రంగా ప్రశ్నించారు. ఇది స్పష్టమైన నిర్లక్ష్యమని వ్యాఖ్యానించారు.

**ట్రాక్టర్లు సీజ్, మాఫియాపై చర్యలకు ఆదేశాలు..**

తక్షణమే అక్కడ అక్రమంగా డంపింగ్ చేస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అక్రమంగా నిర్మాణ వ్యర్థాలు తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను జీహెచ్ఎంసీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డంపింగ్‌కు పాల్పడుతున్న ఇతర వాహనాల వివరాలు సేకరించి త్వరలో కేసులు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. అనుమతి లేకుండా నిర్మాణ వ్యర్థాలను డంపింగ్ చేస్తే భారీ జరిమానాలు, వాహనాల సీజ్‌తో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని జీహెచ్ఎంసీ , ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, హెచ్చరించారు. డంపింగ్ మాఫియాకు సహకరిస్తున్న వరిపైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**శాశ్వత పరిష్కారానికి చర్యలు..**

ఈ ప్రాంతంలో అక్రమ డంపింగ్ పునరావ ృతం కాకుండా ప్రత్యేక పర్యవేక్షణ బ ృందాలను ఏర్పాటు చేయాలని నిర?యించారు. సీసీ కెమెరాల ఏర్పాటు, రాత్రివేళ గస్తీ పెంపు, నిర్మాణ వ్యర్థాల కోసం ప్రత్యేక డంపింగ్ పాయింట్లకు మళ్లింపు వంటి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

**ప్రజల డిమాండ్..**

స్థానికులు, కాలనీవాసులు జీహెచ్ఎంసీ చేపట్టిన చర్యలను స్వాగతిస్తూ, రహదారిని పూర్తిగా శుభ్రం చేసి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. డంపింగ్ మాఫియాను పూర్తిగా అరికట్టినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు..

## తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పీఎంజీఎస్ వై ద్వారా 1,023 కి. మీ. రోడ్లు

-రహదారుల సమస్యలపై పార్లమెంట్ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానం ఇచ్చిన కేంద్రమంత్రి
-నిర్మాణ నాణ్యత పర్యవేక్షణ, నిధుల వివరాలను కోరిన రామసహాయం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో )

న్యూ ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ( పిఎంజీఎస్ వై ), ఆర్సిపిఎల్ డబ్ల్యూఈఏ ఆధ్వర్యంలో 1,023 కి. మీ. రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు కేంద్ర గ్రామీణ అభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి తెలంగాణలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల అనుసంధానంపై లోక్‌సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో 146 రహదారి పనులు, 112 వంతెనల నిర్మాణం.. ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ కింద తెలంగాణకు 146 రహదారి పనులు, 112 వంతెనలు మంజూరు చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. మొత్తం 1,023కిలోమీటర్లు కాగా... రూ.681.15 కోట్ల వ్యయంతో ఇప్పటివరకు 39 రహదారి పనులు (478 కి.మీ.), 50 వంతెనల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మిగిలిన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని, 2026 మార్చి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.నాణ్యత నిధులపై కేంద్ర పర్యవేక్షణ పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న రహదారి పనుల నాణ్యతపై మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ అమల్లో ఉందని కేంద్రం వివరించింది. ఎన్ఆర్ఐడీఏ సాంకేతిక పరిశీలన, జాతీయ%--%రాష్ట్ర స్థాయి నాణ్యత తనిఖీలు, సీఏజీ ఆడిట్ల ద్వారా నిర్మాణ నాణ్యతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిధుల సకాల విడుదల కోసం రాష్ట్రాలతో నిరంతర సమీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

**జాతీయస్థాయిలో ఇలా..**



2016లో ప్రారంభించిన ఆర్‌సీపీఎల్‌డబ్ల్యూఈఏ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, బిహార్, ఛత్తీస్‌గఢ్, జార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని 44 వామపక్ష ప్రభావిత జిల్లాల్లో రహదారి అనుసంధాన పనులు కొనసాగుతున్నాయని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 12,212 కి.మీ. రహదారులు, 701 వంతెనలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 9,764 కి.మీ. రహదారులు, 528 వంతెనలు పూర్తయ్యాయని, మొత్తం వ్యయం రూ.9,339.74 కోట్లు అని వివరించారు.

## ప్రజాభిప్రాయాన్ని పక్కనపెట్టి జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన

-శాస్త్రీయ ప్రమాణాలు పాటించకుండా డివిజన్ల విభజన

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, డిసెంబర్ 16 :

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో దాదాపు 28 మున్సిపాలిటీలను విలీనం చేస్తున్న నేపథ్యంలో, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌ను జీహెచ్ఎంసీలో కలపడానికి సంబంధించి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో నిజాంపేటకు చెందిన బీజేపీ నాయకులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందరరేగా నిజాంపేట బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌ను జీహెచ్ఎంసీలో విలీనం చేయడాన్ని స్వాగతిస్తున్నామని, అయితే డివిజన్ల పునర్విభజన మాత్రం ఎలాంటి శాస్త్రీయ ప్రమాణాలు లేకుండా జరిగిందని తీవ్ర విమర్శలు చేశారు. డివిజన్ల విభజనకు ముందు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, ఉద్యోగులు, ప్రజల అభిప్రాయాలను తీసుకుని నిర?యం తీసుకోవాల్సి ఉండేదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం జీహెచ్ఎంసీలో సుమారు 300 డివిజన్లను ఏర్పాటు చేసినప్పటికీ, కొన్ని డివిజన్లలో కేవలం 9 వేల ఓటర్లు మాత్రమే ఉండగా, మరికొన్ని డివిజన్లలో 80 నుంచి 85 వేల వరకు ఓటర్లు ఉండటం అన్యాయమని పేర్కొన్నారు. డివిజన్ల పునర్విభజన ఓటర్ల ప్రాతిపదికన జరిగిందా? జనాభా ప్రాతిపదికన జరిగిందా? అనే విషయాన్ని ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. దాదాపు రెండు లక్షలకుపైగా ఓటర్లు ఉన్న



నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్‌ను అధికార పార్టీకి అనుకూలంగా నాలుగు డివిజన్లుగా విభజించారని, అదే సమయంలో ఎంఐఎం ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో 9 వేల ఓటర్లతో ఒక్క డివిజన్‌ను ఏర్పాటు చేయడంవెనుక రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. 50 వేలకుపైగా ఓటర్లున్న ప్రాంతాన్ని ఒక్క డివిజన్‌గా పరిగణించడం ఎలా సమంజసమని ప్రశ్నించారు. గత పాలకమండలి కాలంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రజలకు కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేకపోయిందని, రోడ్లు, డ్రైనేజీ, దోమల సమస్య, చెత్త సేకరణలో నిర్లక్ష్యం, ప్రభుత్వ భూముల ఆక్రమణలతో కార్పొరేషన్ పేరు చెడిపోయిందని తెలిపారు. జీహెచ్ఎంసీలో విలీనం తర్వాత ప్రజలకు 20 వేల లీటర్ల వరకు ఉచిత తాగునీరు, ప్రాపర్టీ ట్యాక్స్ వంటి సదుపాయాలు వచ్చినప్పటికీ, ప్రస్తుతం జీహెచ్ఎంసీ తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, ప్రస్తుతం ఉన్న డివిజన్లలోనే మౌలిక వసతులు కల్పించలేని జీహెచ్ఎంసీ, నూతనంగా విలీనం చేసిన డివిజన్లలో ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తుందో వేచి చూడాల్సిందేనని వ్యాఖ్యానించారు. పరిపాలనా వికేంద్రీకరణ సక్రమంగా జరగాలంటే తక్కువ ఓటర్లతో ఎక్కువ డివిజన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి, మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి, సీనియర్ నాయకులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

GENERAL NEWS

తెలంగాణ పత్రిక

బుధవారం
డిసెంబర్ 17 2025
కరీంనగర్



# మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి







**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 16,( తెలంగాణ పత్రిక )**

రంగారెడ్డి జిల్లా,తేదీ: 17-12-2025 బుధవారం జరిగే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే ప్రతి అధికారి జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్న పొరపాట్లుకూడా జరగకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. మంగళవారం మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మంచాల్ మండలమునకు సంబంధించి మంచాలలోని ధన్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ అధికారులకు ఇచ్చిన ఎలక్షన్ మెటీరియల్ పంపిణిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సామాగ్రిని, బ్యాలెట్ పేపర్లను, పోలింగ్ బాక్సులను పరిశీలించారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెక్ చేసి ప్యాక్ చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ మెటిరియల్ క్షుణ?ంగా పరిశీలించి, అన్ని సరిగా ఉన్నాయని నిర్ధారణ చేసుకొని డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బయలుదేరాలని సూచించారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ సిబ్బంది నిర్వహించే వారి విధులను క్షుణ?ంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత్ రెడ్డి, సంబంధిత తహసీల్దార్లు, ఎంపిడిఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## చార్మినార్ జోన్ వద్దు శంషాబాద్ జోన్ ముద్దు

**రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక.**



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీని గ్రేటర్లో విలీనం చేయడంతో పాటు చార్మినార్ జోన్ లో కలపడం తో శంషాబాద్ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని ఎన్ఎస్యుఐ నాయకులు టి. అభిషేక్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ ఒక ప్రత్యేక జోన్ గ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్ లో కలిపితే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. వెంటనే చార్మినార్ జోన్ లో కలపకుండా శంషాబాద్ జోన్ ని ఏర్పాటు చేయాలని ఆయన అభిషేక్ గౌడ్ డిమాండ్ చేశారు.

## పెద్దపులి సంచరిస్తుందని తెలియడంతో ప్రజల్లో భయాందోళనలు

**భిక్కనూరు డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలోని ఆకుతోట రామచంద్రం వ్యవసాయ క్షేత్రంలో పులి దాడి చేయగా ఆవు మరణించింది, ఈ మేరకు అటవీశాఖ ఎఫ్డిఓ రామక ృష? ,ఎఫ్ ఆర్ ఓ రమేష్, డిఆర్ఓ శ్రీధర్ రావు, సెక్షన్ ఆఫీసర్లు సయ్యద్ బాబా, మోబాషరీఫ్ లు అక్కడికి చేరుకొని పులి పాదముద్రలను గుర్తించారు, పులి దాడిలో మ ృతి చెందిన ఆవు యజమానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు, దాడి చేసిన ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు సాయంత్రం వేళ వేకువజామున వ్యవసాయ బావుల వద్దకు, వివిధ పనుల కోసం బయటకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని భయపడవద్దని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు, గ్రామ సర్పంచ్ కోడూరి సాయి గౌడ్ సైతం దాడి చేసిన ప్రాంతానికి చేరుకొని గ్రామ ప్రజలు భయపడవద్దని పులిని పట్టుకునేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు అటవీశాఖ అధికారులు తీసుకుంటున్నారని గ్రామస్తులకు తెలియజేశారు.

# గ్రామ సర్పంచి ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్**

**నేరేడుచర్ల, డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక**



గ్రామ సర్పంచి ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా,బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎన్నికల సిబ్బందిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 17న జరుగుతున్న సందర్భంగా మంగళవారం నేరేడుచర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లేటప్పుడు పోలింగ్ సామాగ్రి అంతా తీసుకున్నారో లేదు చూసుకోవాలన్నారు. ఎన్నికల సిబ్బంది చాలా జాగ్రత్తగా చూసుకోవాలని పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న తర్వాత అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి,ఎంపీడీవోకి సమాచారం అందిస్తే వాటిని పరిష్కరిస్తారన్నారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లకు ఎదురుగా వారి గుర్తులు జాగ్రత్తగా అతికించి పోలింగ్ కేంద్రం ముందు ప్రదర్శించాలని సూచించారు.పోలింగ్ ఉదయం 7:00 గంటల నుండి ఈ మధ్యాహ్నం 1:00 గంట వరకు జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం వేరువేరు చోట్ల ఏర్పాటు చేస్తే బ్యాలెట్ బాక్స్ లను పోలీస్ భద్రతతో వాహనం ద్వారా తరలించాలన్నారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి లెక్కింపు ప్రక్రియ నిర్వహించేటప్పుడు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని,అప్పటినుండి ఎన్నిక ఫలితాలు వచ్చే వరకు ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తి అయ్యేవరకు వీడియో గ్రఫీ చేయాలని అన్నారు. సందేహం ఉన్న ఓట్లపై నిర?యం వచ్చిన తర్వాతే లెక్కింపు ప్రక్రియ ప్రారంభించాలన్నారు.సర్పంచ్ ఓట్లు లెక్కింపు పూర్తయిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేలా మొదటి నోటీస్ ఇవ్వాలని, ఎన్నికల నిర్వహించే గ్రామాలలో శాంతి భద్రత విషయంలో,పోలింగ్ విషయంలో ఏమైనా గందరగోళ పరిస్థితి ఏర్పడినా, అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని పోలింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల ఫలితాలు వెల్లడించిన తర్వాత ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, బాణా సంచాలు కాల్చటం చేయరాదన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసే విధంగా అభ్యర్థులు, అధికారులు, ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి,తహసీల్దార్ సురిగి సైదులు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సనాతన ధర్మాన్ని కాపాడుదాం: చింతకింది గోవర్ధన్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 16, ( తెలంగాణ పత్రిక )**





రాజకీయాలకతీతంగా హిందువులందరూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో కంకణ బద్దులు అవ్వాలని బిజెపి సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల పేట గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన కొయ్యల వినోద రాజా గౌడ్, గ్రామ వార్డ్ మెంబర్లు గురువారం శేరిలింగంపల్లిలోని చింతకింది గోవర్ధన్ గౌడ్ నివాసానికి విచ్చేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. గట్టి పోటీలోను రాజా గౌడ్ బ ృందం భారీ మెజారిటీతో గెలవడం అభినందనీయమని అన్నారు. గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా అందరు కలసి కట్టుగా ఉండి గ్రామాన్ని అభివ ృద్ధి పరచడంతో పాటు హిందూధర్మాన్ని కాపాడాలని సూచించారు. అనంతరం రాజాగౌడ్ తో పాటు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలను ఘనంగా సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో కలసి అల్పాహారం సేవించారు..

## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేయాలి

**-ఎం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు..**



**జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక) డిసెంబర్, 16**

గ్రామాల అభివ ృద్ధికి సర్పంచ్ లు ఐక్యంగా పని చేసి, ప్రజల సమస్యలను వెంటనే అధికారుల ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశలో విజయం సాధించిన వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధనకు ప్రజల సమస్యలు సర్పంచ్ లు వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మొదటి దశ విజయవంతంగా పూర్తి అయిందని, రెండో దశ త్వరలో ప్రారంభం కానుందని చెప్పారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరా జరుగుతుందని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటమి చెందిన నాయకులు నిరుత్సాహ పడకుండా, రేపు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు.అంతకుముందు గ్రామాల వారీగా సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు ఎమ్మెల్యేకు శాలువాలు కప్పి, పూల బొకే లు ఇస్తూ, స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్యే కూడా సర్పంచ్ లకు, ఉప సర్పంచ్ లకు, వార్డు మెంబర్లకు శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు.

## టీయూడబ్ల్యూజే రంగారెడ్డి యూనిట్ పనితీరు భేష్

**-ఏ పి మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ ప్రశంస**



**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 16,(తెలంగాణ పత్రిక)**

జర్నలిస్టు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే యూనిట్ చేస్తున్న క ృషి, పోరాటం ఎంతో గొప్పదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్. అన్నారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి వచ్చిన సందర్భంగా సురేష్,ని రంగారెడ్డి జిల్లా యూనిట్ తరుపున స్వాగతం పలికి, చైర్మన్ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వచ్చిన సందర్భంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.దఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్,ని మర్యాద పూర్వకంగా కలిసిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు డి శ్రీనివాస్, ఆర్గనైజీ%శీ%గ్ సెక్రటరీ ఎండీ యాసీన్, జాయింట్ సెక్రటరీ నరేష్, సభ్యులు మహేందర్, జయరాం, బస్వారాజ్, నూతల పాటి శ్రీనివాస్ చౌదరి, తదితరుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు..ఐజేయూ అనుబంధ ఏపియూడబ్ల్యూజే లో క్రియాశీలంగా ఉన్న సురేష్,ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా, జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా ఉండటం మా యూనియన్ కు శుభసూచకం అని ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా, నేతలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.రెండు రాష్టాల్లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నేతలకు ఆలాపటి సురేష్, అభినందనలు తెలిపారు.జిల్లాలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు క ృషి చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, జిల్లా ఎలాక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు దూపం ప్రసాద్ లను అభినందించి నూతనంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కమిటీ, శేరిలింగంపల్లి యూనిట్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు..

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమం



**భిక్కనూరు, డిసెంబర్ 16 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )**

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండలంలోని 7 ఉపకేంద్ర నుండి గర్భిణీ స్త్రీలను ఆశ కార్యకర్తలు తీసుకొని వచ్చి రక్త పరీక్షలు, ఏత్తు ,బరువు, అధిక రక్తపోటు పరీక్షలు నిర్వహించారు, డాక్టర్ దివ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు కావలసిన పౌష్టికాహారం ఒక విలువలను వివరించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అమిత ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ ,సూపర్వైజర్ రాజమణి, సువర? ఎం ఎల్ హెచ్ పి పూజ పాల్గొన్నారు.

## సిపిఐ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు కు ఘనంగా సన్మానం

– సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు.



చిలుకూరు డిసెంబర్ 16: ( తెలంగాణ పత్రిక )

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి మండల జయమ్మ వెంకటేశ్వర్లు సర్పంచిగా ఎన్నికైన సందరరేగా, మంగళవారం కమ్యూనిస్టు పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు. ఆయన నివాస గృహములో మర్యాదపూర్వకంగా కలిసి శాలువుతో సర్పంచి దంపతులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా బెజవాడ మాట్లాడుతూ,పేదల పార్టీ కమ్యూనిస్టు పార్టీ గెలుపుతో గ్రామం అభివృద్ధి చెందుతుందని తెలిపారు అలాగే నిరుపేదల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని గుర్తు చేశారు జయమ్మ ఆధ్వర్యంలో గ్రామం అభివృద్ధి చెందాలని మనసూర్తిగా కోరుకుంటున్నట్టు తెలిపారు సంఘం రాష్ట్ర గ్రామ కమ్యూనిస్టు పార్టీ నాయకులు నాయకులు సోమ గాని విషు? గౌడ్ రాజశేఖర్ కొండ కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

-కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన ప్రజాప్రతినిధులను కలవనున్న మంత్రి

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం నేడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన ఇటీవల ఎన్నికైన నూతన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కలుస్తారని తెలిపారు. ఈ సందరరేగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలకు కూడా మంత్రి అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.

## వేములవాడ రూరల్ సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సామ తిరుపతిరెడ్డి



వేములవాడ రూరల్, డిసెంబరు,16, తెలంగాణ పత్రిక.

వేములవాడ రూరల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా సామ తిరుపతిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది ఈ సందరరేగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు

## ఎన్నికల నిర్వహణలో పోలీసుల పాత్ర కీలకం



నేరేడుచర్ల, డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

గ్రామ సర్పంచ్ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించాలని సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలంలో మూడో విడత జరుగుతున్న గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి ఎన్నికల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సమస్యలు సృష్టించే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను తనిఖీ చేయాలని,గుర్తింపు కార్డులు ఉంటేనే అనుమతించాలని సూచించారు. శాంతి భద్రత విషయంలో సమస్య వచ్చినప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ నాయక్, వివిధ మండలాల ఎస్సైలు, ఏఎస్ఐలు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# స్థానిక ఎమ్మెల్యే మంత్రి భర్త 70 కోట్లు ఖర్చుపెట్టి గెలిచామని వాళ్లే చెప్పుకున్నారు, ఆ డబ్బు తిరిగి సంపాదించుకోవడానికి ఈ అక్రమ కబ్జాలను అంగీకరించారు

-అజంజాహి మిల్లు కార్మిక భవనాన్ని నేలమట్టం చేసిన కాసం ఓం నమశివాయను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలి.....
-కార్మికులకు నూతన పింఛన్ అమలు చేయాలి.....
-బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు డిమాండ్ చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక





అజంజాహి మిల్లు కార్మికుల భవనం 75 ఏళ్ల చరిత్ర కలిగినటువంటి కార్మిక భవనం నీలమట్టం చేసిన కాసం ఓం నమశివాయను ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలి ,కార్మికులకు ప్రభుత్వం కార్మికులకు నూతన పింఛన్ అమలు చేయాలని కార్మిక సమ్మెలో పాల్గొన్నా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు వరంగల్ జిల్లా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రతిప్ రావు , ఈ సందరరేగా సమ్మెను ఉద్దేశించి ప్రదీప్ రావు మాట్లాడుతూ నీవు కార్మికుల భవనం కోసం పాటుపడుతున్నావా, కాసం భవనం కోసం పాటుపడుతున్నావా. నీ వైఖరి వెల్లడించు లేదంటే నిన్ను వరంగల్ తూర్పులో కాదు రాష్ట్రంలో కూడా ఎక్కడ తిరగనివ్వరు కార్మిక కుటుంబాలు.నువ్వు హామీ ఇచ్చి మాట తప్పినవ్, నిన్ను ఇదే కార్మికుల కుటుంబాలు బయట తిరగనియ్యకుండా చేస్తారు, నీకు చాతన కాకుంటే తక్షణమే రాజీనామా చెయ్యి. అఖిలపక్ష నేతలతో కలిసి ఈ సమస్యను పరిష్కరించే వరకు నీ ఇల్లును ముట్టడిస్తాం.గత పాలకులే నిదర్శనం కార్మికుల జోలికి వస్తే వారికి ఏ గతి పట్టిందో అదే పరిస్థితి ఈ యొక్క ప్రభుత్వానికి పట్టడం ఖాయం. అజం జాగి కార్మికుల హక్కుల కోసం నిర్మితమైన కార్మిక భవనాన్ని గత సంవత్సరం కబ్జాకు గురై, స్థానిక ఎమ్మెల్యే మంత్రి భర్త ప్రారంభోత్సవానికి రావడం, దానిని అఖిలపక్ష నేతలతో కలిసి మేము అందరం నిలదీసి, నిరసన చేసి పేద కార్మికుల కుటుంబాలకు అందజేయాలని తెలిపాము. మా నిరసనకు, ఆగ్రానికి కళ్ళు తెరుచుకున్నట్టు చేసి నేను చేసిన పని తప్పు అని చెప్పి కార్మిక లకు నేనే స్వయంగా కబ్జాకు గురైన భూమిని కొనుగోలు చేసి ఆట్టి స్థలంలో భవనాన్ని ఏర్పాటు చేస్తానన్న మాటలు ఏమైపాయే. నువ్వు కార్మికుల పక్షమా కబ్జా కోరల మధ్య తక్షణమే తెలుపాలి. ఈ హామీ ఇచ్చి కూడా సంవత్సరం పూర్తయిన, ఎటువంటి స్పందన లేదు, కబ్జా చేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు లేదు, ఎటువంటి శిక్షలు లేవు, ప్రభుత్వం ఎటువంటి నిర?యం లేదు దానిని పరిగణలోకి తీసుకొని నేడు ఈ యొక్క నిరసనను పునః ప్రారంభం చేయడం జరిగింది. ఇది కేవలం భవన కబ్జా కాదు...ఇది కార్మికుల హక్కులపై దాడి.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వంచన పాలనకు నిదర్శనం. నిద్రపోతున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని మేల్కొల్పే వరకు ఈ పోరాటం ఆగదు.

## సర్పంచ్ అభ్యర్థి గా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

-బంగ్లాపల్లి గ్రామ సర్పంచ్ కటంగురి రవీందర్ రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక( డిసెంబర్, 16)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి, రవీందర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ గా, గెలుపొందిన సందరరేగా విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలు నేను కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేషిన నాటినుండి,నావెన్నుతట్టి, నా వెన్నంటే ఉండి, నన్ను, మన పార్టీ వార్డు మెంబర్లను, గెలిపించిన గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామంలోని యూత్,పార్టీ కార్యకర్తల, సహకారంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం, ఎం ఎల్ ఏ గంద్ర సత్య నారాయణ రావు. సహకారంతో గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉంటానని, గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద గ్రామ ప్రజలందరు, గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ గెలిపించినందుకు ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, గ్రామ ప్రజలందరికీ, ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు ..

## ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బోడుప్పల్ కు తరలించొద్దు

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



ఉప్పల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బొడుప్పల్ కి తరలించవద్దు అని రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ను డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయం లో కలిసి వినతి పత్రం అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అలాగే కాప్రా సబ్ రిజిస్టర్ కార్యాలయం నూతన భవనం ఏర్పాటు చేయాలని మంత్రి ని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

## భవానిపేట్ ఎన్నికలో సర్పంచ్ గా గెలుపు పొందిన పర్చురీ నాగేంద్ర ను ఘన సన్మానము

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 16. బోధన్ మండలం :



బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులను టిటిడి కళ్యాణమండపం లో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సాలదారులు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ మండలం పరిధిలోన భవానిపేట్ గ్రామ ఎన్నికలో విజయం పొందిన వార్డు సభ్యులు మరియు సర్పంచ్ పర్చురీ నాగేంద్ర ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ని పూలమాలవేసి మర్యాద పూర్వకంగా కలిసినారు. అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గ్రామ పంచాయతీకి ఎన్నికైన వార్డ్ సభ్యులను మరియు సర్పంచ్ పర్చురీ నాగేంద్ర ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం లక్ష్యమని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ద్వారా కేటాయించే నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

# ఆశ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

హుజురాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తనుగుల గ్రామ ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న సంపూర? అనారోగ్యంతో గత పది రోజుల క్రితం గుండెపోటుతో మరణించడం జరిగింది,ఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు వైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు ఆశ కార్యకర్తలు అందరూ కలిసి 45,500/- నగదును ఆమె కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు,ఈ సహాయం స్వర్గీయ సంపూర? కుటుంబానికి కొంత ఊరట ఇస్తుందని వైద్యాధికారి డాక్టర్ వరుణ తెలిపారు.దవైద్యాధికారి,ఆరోగ్యశాఖ సిబ్బంది, మరియు ఆశా కార్యకర్తలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సూపర్వైజర్ అరుణ, ల్యాబ్ టెక్నీషియన్ రామకృష?, ఏఎన్ఎంలు రమ,మనీ,ఆశ కార్యకర్తలు దీపిక,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆరెంపుల గ్రామానికి ఆదర్శ పాలన అందించాలి దయాకర్ రెడ్డి

-నూతన సర్పంచ్ సతీష్ కు అభినందన



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రూరల్ : మండలంలోని ఆరెంపుల గ్రామానికి చెందిన బండి సతీష్ ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 680 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించిన విషయం విధితమే. ఈ సందరరేగా ఆయన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా తుంబూరు దయాకర్ రెడ్డి బండి సతీష్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. గ్రామాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజల ఆశలను నెరవేర్చే విధంగా పనిచేయాలని సూచించారు. సర్పంచ్‌గా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆరెంపుల గ్రామానికి ఆదర్శ పాలన అందించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామ మాజీ సర్పంచ్‌లు బండి జగదీష్, చింతమల్ల రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప సర్పంచ్ దావీదు మరియు వార్డు సభ్యులు ఎనిగళ్ళ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బర్రెంకల కుంట హాంఫట్!








-బర్రెంకల కుంట పై రియల్టర్ కన్ను హారతి కర్పూరంలా కరిగిపోతున్న విస్తీర?ం
-చెరువులకు చెర మండల పరిధిలో మాయమవుతున్న కుంటలు
-గతంలో రైతులతో ప్రభుత్వ భూమి అని లెటర్ రాయించుకున్న అధికారాలు

నార్సింగి డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని వివిధ గ్రామాల్లో చెరువులు, కుంటలకు సంబంధించిన విలువైన శిఖం భూములు కబ్జాలకు గురవుతున్నా అధికార యంత్రాంగం పట్టింపు లేనట్లుగా వ్యవహరిస్తున్నది. ఆక్రమణదారులకు అధికారులే అండగా ఉండి కబ్జాలకు సహకరస్తునారనే ఆరోపణలకు ఉన్నతాధికారుల ఉదాసీనత బలం చేకూరుస్తున్నట్లుందనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతన్నాయి. ఎన్నో దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలకే కాకుండా ఇంకా ఎన్నో రకాలుగా జీవనాధారమైన గొలుసుకట్టు చెరువుల, కుంటలను ఎక్కడికక్కడ అక్రమార్కులు చెరబట్టారు. కబ్జారాయుళ్లు కోట్లాది రూపాయల విలువైన వందల ఎకరాల శిఖం భూములను కబ్జా చేశారు. చెరువులు, కుంటల ఊపిరి తీసి వాటి ఉనికిని ప్రశ్నార్థకం చేశారు, ఎక్కడికక్కడ కుంటలు, చెరువులకు సంబంధించిన భూములు, కాలువలు అన్యాక్రాంతం అవుతున్నాయి. రైతులు మొరపెట్టుకున్న రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోంచుకోవడం. లేదని వివర్శలున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, పాలకుల అలసత్వ కారణంగా చెరువులను, కుంటలను కబ్జా చేస్తున్నారు.

**బర్రెంకల కుంట కబ్జా......?**

నార్సింగి మండల కేంద్రంలోని బర్రెంకల కుంట సర్వే నంబర్ 624 లో 5 ఎకరాల 14 గుంటలు ఉన్నట్లుగా రెవెన్యూ రికార్డులలో నమోదు అయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎఫ్‌టీఎల్,బఫర్ జోన్ చిన్న చెరువులు, కుంటలకు 9 మీటర్ల వరకు బఫర్ జోన్ పరిధి ఉంటుంది.కబ్జాదారులు మాత్రం తమకు ఏ నిబంధనాలతో సంబంధం లేదంటూ బర్రింకల కుంటలో అడ్డంగా ప్రహరీ గోడ నిర్మాణం చేస్తూ దర్జాగా కబ్జా చేస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే**

జులై 4వ తేదీ రోజు పత్రికల్లో కబ్జాకు గురి అవుతున్న బర్రెంకల కుంట అనే శీర్షికతో ప్రచురితం అవగానే గతంలో ఉన్నటువంటి తహసిల్దార్ షేక్ కరీం, ఆర్ ఐ శ్రీధర్,సర్వేర్ శ్రీకాంత్,ఇరిగేషన్ ఏఈ సాయికిరణ్,ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జూలై 9 వ తేదీన సర్వేనెంబర్ 624 లో బర్రెంకల కుంట పూర్తి విస్తీర?ం రికార్డులో 05 ఎకరాల 14 గుంటలు ఉందని కుంటను కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నించిన విషయం తెలిసి సర్వే నిర్వహించి సుమారు రెండు ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు తేలిందని మంగళవారం ఇరిగేషన్ అధికారులతో పాటు కబ్జాకు గురైన కుంట హద్దులను ఏర్పాటు చేసి కబ్జా చేసిన వారిని స్థలాన్ని వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించడం జరిగిందనీ ఆయన తెలపడం జరిగింది.కానీ ఇప్పుడు గతంలో ఉన్నటువంటి తహసిల్దార్ కరీం పదవి విరమణ చేయగా నూతనంగా వచ్చిన ఎమ్మార్వో గ్రేసి బాయ్ కి కూడా బర్రింకలకుంట కబ్జాకు గురువు అవుతుందని వచ్చిన సమాచారం మేరకు తహశీల్దార్ ,ఇరిగేషన్ అధికారులు కలిసి అక్కడికి వెళ్ళగా కొంతమంది రైతులు పంట వేసి ఉండగా ఆ రైతులను పిలిపించి అది ప్రభుత్వ భూమి అని ఈ పంట వరకు వేసి వచ్చే పంట వెయ్యకూడదు అని లెటర్ రాపించుకోవడం జరిగిందని తెలుస్తుంది.ఇంతవరకు బాగానే ఉంది ఈ ప్రభుత్వ భూమి రోడ్డు పక్కనే ఉండటం వలన కోట్ల రూపాయలు పలుకుతుంది.గతంలో ఎమ్మార్వో సర్వే చేయించి సర్వే రిపోర్టు అధికారులు ఇరిగేషన్ అధికారులకు ఇవ్వకపోవడం కొంత అనుమానంగా ఉంది.కొద్ది రోజుల క్రితం ఈ ప్రభుత్వ భూమి వెనకాల ఉన్నటువంటి భూమిని కొంతమంది ప్రైవేటు వ్యక్తులు భూమిని కొనుగోలు చేసి వారి భూమికి చుట్టూ పలకలు వేస్తూ రోడ్డు పక్కనే ఉన్నటువంటి ఈ ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేయడానికి పలకలు వేస్తూ ఉండగా ఇది ప్రభుత్వ భూమి అని చుట్టుపక్కల వాళ్ళు చెబుతున్న ఇది మా భూమి అని ఏడి సర్వే పేపర్ కూడా ఉందని వారు తెలపడం జరిగిందని వారు అన్నారు. ఇట్టి విషయంపై చుట్టుపక్కల రైతులు తాసిల్దార్,ఇరిగేషన్ అధికారులకు చెప్పగా వారు అ పనిని ఆపించడం జరిగింది.మళ్లీ కొద్ది రోజుల తర్వాత ప్రభుత్వ భూమిలోకి పలకలు వేయడం, మళ్లీ ఎలక్షన్ టైం లో ఎవరూ ఉండరని ప్రైవేటు వ్యక్తులు ప్రభుత్వ భూమిలోకి మట్టి తరలిస్తున్నారని కబ్జాకు గురవుతుందని అధికారులకు చెప్పిన చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.దీనిని బట్టి చూస్తే అధికారులు సర్వే చేసి సర్వే రిపోర్ట్ ఇవ్వకపోవడం మరియు అప్పుడు లేని ఏడి సర్వే రిపోర్టు ఇప్పుడు ఎలా వచ్చింది అని పలు అనుమానాలకు దారితీస్తున్న వైనం అధికారులు, ప్రైవేటు వ్యక్తులు ఒకటి అయ్యారని ఆ చుట్టుపక్కల రైతులు గుసగుసలాడుతున్నారు.ఇట్టి విషయంపై అధికారులు వెంటనే స్పందించి కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని కాపాడాలని చుట్టుపక్కల రైతులు కోరుకుంటున్నారు.

**ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్ వివరణ కోరగా**

గతంలో ఎమ్మార్వో కరీం సార్ గారు ఉన్నప్పుడు సర్వే నెంబర్ 624 లో 05 ఎకరాల 14 గుంటలు సర్వే నిర్వహించి హద్దులు పాతి బోర్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆ తర్వాత మూడు నాలుగు రోజుల వ్యవధిలో సర్వే రిపోర్ట్ విషయమై తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి సర్వే రిపోర్టు అడగటం జరిగిందని అంతలోనే ఎమ్మార్వో కరీం పదవి విరమణ చేయడం జరిగిందని.ఈ నాలుగు నెలల వ్యవధిలో పలుమార్లు తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సర్వే రిపోర్టు అడిగిన అధికారులు నిర్లక్ష్యం చేయడం జరిగిందని ఇప్పటి కూడా ఆ సర్వే రిపోర్ట్ ఇవ్వలేదని ఆయన అన్నారు.గత రెండు రోజులుగా బర్రెంకల కుంటలో మట్టి పోస్టు మంగళవారం రోజున చదును చేస్తున్నారని సమాచారం రావడంతో అక్కడికి వెళ్లి దానిని ఆపడం జరిగిందని అదే విధంగా తహశీల్దార్ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్లో వారిపై కంప్లైంట్ చేయడం కూడా జరిగిందని వారు అన్నారు.

**తహశీల్దార్ గ్రేస్ బాయ్ ని వివరణ కోరగా**

624 ప్రభుత్వ భూమిలో మట్టి పోసి మంగళవారం రోజున చదును చేస్తున్నారని సమాచారం రావడంతో సంబంధిత ఇరిగేషన్ అధికారులకు తెలపడం జరిగింది.అదేవిధంగా బర్రింకల కుంటకు సంబంధించి ఏడి గారికి సర్వే నిర్వహించాలని లెటర్ కూడా రాయడం జరిగిందని.ఏడి సర్వే అయ్యేవరకు ఆ భూమిలో ఎటువంటి పనులు నిర్వహించకూడదని నిర్వహించినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారు అన్నారు.

# అధికారుల వైఖరికి నిరసనగా అంబేద్కర్ కు వినతిపత్రం

-నిద్రమత్తులో విద్యాశాఖ ఉన్నతాధికారులు
-ఎంఈఓ పై చర్యలు తీసుకోకపోవడానికి గల ఆంతర్యం ఏమిటి.
-ఇది ప్రజా ప్రభుత్వం కాదు దగా ప్రభుత్వం.
-అధికారులకు కొమ్ముకాసే ప్రభుత్వం.
-ఎంఈఓ ను కార్యాలయ పనులు చేసిన ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలి.
-చర్యలు తీసుకోకపోతే ఎంఈఓ , గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడి అధికార దుర్వినియోగంపై పోస్టర్ ఆవిష్కరణ.
-ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్యకిరణ్.

హుజురాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)

విద్యాశాఖ అధికారుల తీరుకు నిరసనగా హుజరాబాద్ పట్టణంలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినట్లు ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ మెంబర్ కొలుగూరి సూర్య కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ మండల విద్యాధికారి పై విద్యాశాఖలో పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకపోవడంలో గల ఆంతర్యం ఏమిటో తెలియడం లేదని హుజరాబాద్ మండలం లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని హుజరాబాద్ మండల విద్యాధికారి, స్కూల్ అసిస్టెంట్ గణితం బోధించవలసిన గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు కుమ్మక్కై కార్యాలయ విధుల పేరిట బోధ నేతల పనులు చేయడం కచ్చితంగా విద్యార్థులకు అన్యాయం చేసినట్లే అని అన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో , విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు మరియు కమిషనర్ సంచాలకులు విద్యాశాఖ డైరెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని విద్యార్థులకు పాఠాలు బోధించి జీతాలు పొందవలసిన ఉపాధ్యాయుడు ఎంఈఓ కార్యాలయంలో విధుల పేరిట టైంపాస్ చేశాడని గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు పొందాడని



పాఠాలు చెప్పకున్నా జీతాలు పొందడం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు తక్షణమే ప్రభుత్వం ఇట్టి విషయమై దృష్టిసారించి హుజరాబాద్ ఎంఈఓ ను,గోపాల్ రెడ్డి అనే ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలను, న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని ఇట్టి విషయమై దశల వారీగా ఉద్యమం ఉద ృతం చేస్తానని వీరి అధికార దుర్వినియోగంపై పోస్టర్ ఆవిష్కరణ చేస్తానని తెలిపారు.

# ఆమీన్పూర్ GHMC డిలిమిటేషన్ పై ప్రజల అభ్యంతరాలు






-కమిషనర్‌కు వినతిపత్రం అందజేత

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

GHMC డిలిమిటేషన్‌లో ఆమీన్పూర్‌కు సంబంధించి ప్రతిపాదించిన వార్డు విభజనలపై స్థానిక ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమీన్పూర్ జనాభా సుమారు 1.25 లక్షలు ఉన్న నేపథ్యంలో కనీసం నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ GHMC కమిషనర్ ఆర్.వి. కర్నన్‌కు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత ప్రతిపాదనలో కేవలం రెండు డివిజన్లు మాత్రమే (270--ఆమీన్పూర్, 271--సుల్తాన్‌పూర్) చూపించడం పరిపాలనపరంగా అనుకూలం కాదని తెలిపారు. రోజురోజుకూ అభివృద్ధి చెందుతూ జనాభా పెరుగుతున్న ఆమీన్పూర్‌కు నాలుగు డివిజన్లు అవసరమని పేర్కొన్నారు. మొత్తం జనాభాను దృష్టిలో ఉంచుకుని ప్రతి డివిజన్‌కు సుమారు 30 వేల మందికి మించకుండా విభజించాలని, అదేవిధంగా ఒక డివిజన్‌ను తప్పనిసరిగా బీరంగూడ డివిజన్గా నామకరణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత డిలిమిటేషన్‌ను పునర్విమర్శించి తగు సవరణలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీ. శశిధర్ రెడ్డి అమీన్పూర్ పట్టణ INC అధ్యక్షులు, భైసా సుధాకర్ యాదవ్ బీరంగూడ దేవాలయం చైర్మన్ తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో అధికారులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



54 లక్షల రూపాయల వ్యయంతో నాచారం బుడగ జంగాల స్మశాన వాటికలో చేపట్టిన అభివ ృద్ధి పనులను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్మశానవాటికలో నిర్మించిన స్థానాల గదులను బర్నింగ్ ప్లాట్ ఫారం లు వెయిటింగ్ హాల్ లను పర్యవేక్షించడం జరిగింది స్మశాన వాటికలో చిందర వందలుగా పిచ్చి మొక్కలు ఉన్నాయని వాటిని కూడా తొలగించి స్మశాన వాటికలో పాములు రాకుండా చేయాలని అధికారులకు కార్పొరేటర్ సూచించారు స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన కరెంటు స్తంభాలకు తొందర్లోనే లైట్లు ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ హామీ ఇచ్చారు స్మశాన వాటిక అభివ ృద్ధిపై బుడగ జంగాల పెద్దలు చాలా సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. మొత్తం నియోజకవర్గంలోనే బుడగ జంగాల కంటూ ప్రత్యేక స్మశాన వాటిక ఉండడం అది కార్పొరేటర్ ప్రత్యేక చొరవతో అభివ ృద్ధి చెందడం చాలా సంతోషమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డి ఈ బాలక ృష? ఏఈ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బి ఆర్ ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ లడ్డు శివ నరసింహ అంజయ్య క ృష?య్య రాము శంకర్ క ృష? రమేష్ తదితరులు పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

- బాల్య వివాహం గురించి తెలిస్తే 1098 కి సమాచారం ఇవ్వండి
- చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్

కరీంనగర్ టౌన్, డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)



కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలోని మహిళా సంఘాలకు, పాఠశాల లో మరియు అంగన్వాడీ కేంద్రం లో బాల్య వివాహ ముక్త్ బారత్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహల పైన అవగాహన సదస్సులు ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కో ఆర్డినేటర్ ఆవుల సంపత్ మాట్లాడుతు బాల్య వివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత, బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని అన్నారు. బాల్య వివాహల గురించి తెలిస్తే 1098 కి ఫోన్ చేయాలన్నారు. ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయి వయసు 21 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిపిస్తే మానసిక, శారీరక అనర్థాలు సంభవిస్తాయని వారు పేర్కొన్నారు. వారికి జన్మించే పిల్లలు కూడా ఆరోగ్యకరంగా ఉండరని వైకల్యం కలిగి ఉంటారనే విషయాన్ని తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. యుక్త వయసు పిల్లలతో తల్లి తండ్రులు ప్రేమగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేసు వర్కర్ ప్రియాంక, పాఠశాల టీచర్స్ రంగయ్య, ఉషావాణి మహిళా సంఘాల వివో పావని, అంగన్వాడీ టీచర్ సుజాత, మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతతో సీసీ కెమెరాల ఏర్పాటు డీసీపీ రితిరాజ్



పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



సామాజిక బాధ్యతలో భాగంగా ప్రతి ఒక్కరూ స్వఛరేదంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సహకరించాలని మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 32 సీసీ కెమెరాలను మాదాపూర్ డీసీపీ రితిరాజ్, మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.సీసీ కెమెరాల ద్వారా నేరాలను అదుపు చేయడంతో పాటు క్రైమ్ రేటు గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమని సూచించారు. మియాపూర్, చందానగర్, కొల్లూర్ తదితర ప్రాంతాల్లో మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖ శాయశక్తులా క ృషి చేస్తుందని అన్నారు. తారానగర్ మార్కెట్ నుంచి పటాన్‌చెరు ఇక్రిశాట్ వరకు ఏర్పాటు చేసిన ఈ 32 సీసీ కెమెరాలు నిరంతర నిఘా ఉంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ జగన్నాథ్‌తో పాటు మియాపూర్, కొల్లూర్, చందానగర్ సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



# మాజీ ఎమ్మెల్యే గండ్రను కలిసిన నూతన సర్పంచ్ లు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 16

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి గ్రామ నూతన సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి మరియు వార్డు మెంబర్లు,అదే విధంగా గణపురం మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ తోట రాకేష్ మరియు వార్డు మెంబెర్స్ గుండు సుభాష్, జంజర్ల సుభద్ర శ్రీను, ఎంకటి దేవేందర్ తదితరులు. సర్పంచ్ మరియు వార్డు సభ్యులను అదే విధంగా వారి గెలుపు కొరకు కృషి చేసిన వారిని మాజీ ఎమ్మెల్యే గండ్ర శాలువ కప్పి సత్కరించారు. ఈ సందరరేగా ఎస్ ఎం కొత్తపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లగొండ పద్మ తిరుపతి మరియు మారేపల్లి సూర్యప్రకాష్,ఎల్లగొండ సతీష్, దండ్రే రణపతి,మర్రి అశోక్ మాజీ ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారి వెంట మండల మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# GHMCలో అమీన్‌పూర్ వార్డు క్రమబద్ధీకరణపై బంధం కొమ్ము వాస్తవ్యులు బిక్షపతి వినతి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



GHMCలో విలీన ప్రక్రియలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన వార్డు క్రమబద్ధీకరణపై బంధం కొమ్ము గ్రామ వాస్తవ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు బంధం కొమ్ము వాస్తవ్యులు బిక్షపతి GHMC అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అమీన్‌పూర్ పరిధిలోని ఉమ్మడి ఐదు గ్రామాలు మరియు వాటికి అనుబంధ కాలనీలను విడదీసి, దూర ప్రాంతాల వార్డులతో కలపడం వల్ల స్థానిక ప్రజల మనోభావాలు దెబ్బతింటున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. 1952 నుంచి ఈ ఐదు గ్రామాలు ఒకే యూనిట్‌గా కొనసాగుతూ, గ్రామపంచాయతీగా మరియు 2019లో మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత కూడా సమైక్యంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. GHMCలో కూడా అమీన్‌పూర్ పరిధిలోని ఐదు గ్రామాలు మరియు వాటి కాలనీలను విడదీయకుండా ఒకే యూనిట్‌గా వార్డులు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర?యం తీసుకోవాలని బంధం కొమ్ము వాస్తవ్యులు బిక్షపతి విజ్ఞప్తి చేశారు.

# బోదులబండ సర్పంచ్ విజయం పాలేరు గర్వకారణం

: దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన కట్టెకోల నాగార్జున మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా దయాకర్ రెడ్డి నాగార్జునను శాలువాతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు.ఇప్పటివరకు జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అత్యధికంగా 1505 ఓట్ల మెజారిటీ సాధించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో నాగార్జున నిరూపించారని దయాకర్ రెడ్డి ప్రశంసించారు. ఈ ఘన విజయం పాలేరు నియోజకవర్గానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి గర్వకారణమని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవలో నాగార్జున ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొడాలి గోవింద్ రావు, మీసా నాగేశ్వరరావు, మీసా ముత్తయ్య, పొట్టపింజర రవి, ఎస్.కె. ఖాజామియా, అహ్మద్, అనంతు కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో బీఆర్ఎస్ మరింత బలోపేతం

-గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన హరీష్ రావు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీ మరింత పటిష్టంగా ముందుకు సాగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంగళవారం గుమ్మడిదల మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో విజయం సాధించిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు హైదరాబాద్‌లోని హరీష్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు కోలన్ బాల్ రెడ్డి, కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా హరీష్ రావు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలోపేతంగా కొనసాగుతోందని తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి విజయం కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్‌లు మంజుల సత్తయ్య, లావణ్య గోవర్ధన్ రెడ్డి, కొమ్ము శ్రీను, దుర్గా నర్సింగరావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 40 వేల ఓటర్లకు ఒక్క డివిజన్ ఏర్పాటు చేయాలి

-ఎమ్మెల్సీ డా. చిన్న మైల అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



GHMC పరిధిలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా వార్డుల పునర్విభజన చేపట్టాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల అంజిరెడ్డి డిమాండ్ చేశారు. మొత్తం 1.40 కోట్ల ఓటర్లను దృష్టిలో ఉంచుకుని 300 వార్డులు కేటాయించి, ఒక్కో వార్డుకు సుమారు 40 వేల ఓటర్లు ఉండే విధంగా డివిజన్లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆర్వీ కర?న్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వార్డుల ప్రిలిమినరీ నోటిఫికేషన్‌పై పలు అభ్యంతరాలు తన దృష్టికి వచ్చాయని తెలిపారు. ఆ అభ్యంతరాలను ప్రభుత్వం సీరియస్‌గా పరిగణలోకి తీసుకుని వెంటనే పరిశీలించాలని కోరినట్లు చెప్పారు.వార్డుల పునర్విభజన ఏ ప్రాతిపదికన చేశారో, ఎవరి అభిప్రాయాలు తీసుకుని ముసాయిదా విడుదల చేశారో ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కనీసం ప్రస్తుత కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బస్తీ సంఘాలు, కాలనీ పెద్దలు, ఫీల్డ్‌లోని ప్రజలతో కూడా సంప్రదింపులు జరపకుండా డివిజన్ల పెంపు, పేర్ల మార్పులు చేయడం సరికాదన్నారు.ఇప్పటికే ఉన్న 150 డివిజన్లకే సిబ్బంది లేరని, సగానికి పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇది పూర్తిగా ప్రజలకు సంబంధించిన అంశమని, తొందరపాటు నిర?యాలు తీసుకోకుండా రాజ్యాంగబద్ధంగా డివిజన్ల పునర్విభజన చేయాలని, ప్రజల అభ్యంతరాలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్సీ డా. చిన్న మైల అంజిరెడ్డి డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు





సదాశివపేట,డిసెంబర్ 16, (తెలంగాణ పత్రిక)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై సదాశివపేట మండలంలోని అంకెనపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం నాడు సంగారెడ్డిలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరంతా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందరరేగా నిర్మల జగ్గారెడ్డి గారు కొత్తగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రాంరెడ్డి , సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న పాల్గొన్నారు.అంకెనపల్లి గ్రామానికి చెందిన వీరన్న, చంద్రప్ప, బీరప్ప, మల్లేశం, సంగన్న, మహేష్, రమేష్, సురేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయని, అందుకే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ వైపు వలసలు పెరుగుతున్నాయని ఈ సందరరేగా నేతలు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జాగృతి జనం బాట

- కవితక్క చేపట్టిన జనం బాట అనేక ప్రజా సమస్యలకు పరిష్కారం
- గుంజపడుగు హరిప్రసాద్ జిల్లా అధ్యక్షులు తెలంగాణ జాగృతి

కరీంనగర్ టౌన్,డిసెంబర్16(తెలంగాణ పత్రిక)

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వ ఆస్తులను, భూములను కాపాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంలో విఫలం చెందిన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నిస్తూ. ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందరరేగా కరీంనగర్ లో జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కవితక్క జాగృతి జనం బాటలో భాగంగా రెండు నెలలుగా పదకొండు జిల్లాలను పూర్తిచేసుకుని అనేక ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ జాగృతి బలోపేతానికి ప్రజల మద్దతును, ప్రజల సూచనలను, సలహాలను స్వీకరిస్తూ ముందుకు సాగుతా ఉంటే కొంతమంది స్వార్థపరులు కబ్జాకోరులు కవితక్క మీద ఇష్టమైన విధంగా మాట్లాడుతున్నారు అలాంటి నాయకుల తీరును కరీంనగర్ జిల్లా జాగృతి తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు.కవిత బీసీలకు న్యాయంగా చట్టబద్ధంగా 42% రిజర్వేషన్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాజిక తెలంగాణనే లక్ష్యంగా ముందుకు సాగుతుంటే అది ఓర్వలేని జగదీశ్వర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, మాధవరం కృషా?రావు ల కడుపులు తరుక్కుపోయి బీసీలకు రిజర్వేషన్ వస్తే తమకు ఎక్కడ ఇబ్బంది అవుతుందో అని కక్షగట్టి ఒక ప్లాన్ ప్రకారం జిల్లాకు ఒక నాయకుడు కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు.కవిత చేపట్టిన జనం బాటలో అత్యధికంగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది గతంలో చేసే అవకాశం ఉన్న చెయ్యని ఇప్పుడు ఉన్న ప్రతిపక్షాన్ని కూడ ప్రశ్నిస్తుంది కేంద్రంలో అధికారంలో ఉండి బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే స్థానంలో ఉండి ఇవ్వని బిజెపిని కూడ ప్రజల ముందు దోషిగా నిలబెడుతుంది.ఇవన్నీ గమనించిన తెలంగాణ ప్రజలు, బడుగు బలహీన వర్గాలు కవితక్క ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని, జాగృతి ఒక రాజకీయ వేదికగా మార్చాలని ప్రజలు కోరుకుంటారు దానికి నిదర్శనమే నిన్న సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కవితమ్మను ప్రజలు కోరడంతోనే అర్థమయిపోయింది.బడుగు బలహీన వర్గాలు పేద ప్రజలు కవితమ్మ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవ చేయాలన్నదే జనం బాటలో




అనేకమంది ప్రజలు తండోపతండాలుగా కవితమ్మ వద్దకు వచ్చి తమ గోడును వెలబోసుకోవడమే ఇందుకు నిదర్శనం.అది గిట్టని నాయకులు, కుహనా మేధావులు ప్యాకేజీలు తీసుకొని కవితమ్మ మీద ఆరోపణలు చేస్తున్నారు అలాంటి వారందరికీ జాగృతి కరీంనగర్ జిల్లా పక్షాన హెచ్చరిస్తున్నాం. అనవసరంగా తమ స్థాయిని మరిచి కవితక్క మీద అసత్యపు ప్రచారం కానీ అనవసరపు విమర్శలు కానీ చేస్తే జాగృతి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు మీకు ప్రజాస్వామ్యబద్ధంగా బుద్ధి చెబుతామని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జాగృతి జిల్లా నాయకులు బూడిగ పరుశురాం గౌడ్, రంగరవేణి లక్ష్మణ్, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షులు కుతాడి శ్రీనివాస్, ఆటో విభాగం జిల్లా నాయకులు కొత్తూరి రఘు, జిల్లా నాయకులు గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# GHMC కౌన్సిల్‌లో డిలిమిటేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

హైదరాబాద్ GHMC ప్రధాన కార్యాలయంలో గౌరవ మేయర్ గద్వాల విజయలక్ష్మి గారి అధ్యక్షతన అజెండా నెం.20తో నిర్వహించిన కార్పొరేషన్ 9వ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పాల్గొని వార్డుల డిలిమిటేషన్ ప్రక్రియపై అభ్యంతరాలు, సూచనలు వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, నూతన విభజనలో భాగంగా 113వ డివిజన్ పటాన్‌చెరును రెండు భాగాలుగా విభజించి 266 పటాన్‌చెరు, 267 జేపీ కాలనీగా మార్చినప్పటికీ విభజన సక్రమంగా జరగలేదన్నారు. అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్ వార్డుల్లో లక్షా 25 వేలకుపైగా ఓటర్లు ఉండగా కేవలం రెండు వార్డులుగా మాత్రమే విభజించారని తెలిపారు. అలాగే తెల్లాపూర్‌లో కేసీఆర్ గారు నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో లక్షకు పైగా ఓటర్లు ఉండగా, తెల్లాపూర్--ముత్తంగి ప్రాంతాలను రెండు వార్డులుగానే విభజించడం వల్ల పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నారు. 267 జేపీ కాలనీగా మారిన డివిజన్‌కు బడ్లగూడ ప్రజలు తమ ప్రాంత పేరును డివిజన్ పేరుగా పెట్టాలని కోరుతున్న నేపథ్యంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. భారతి నగర్ డివిజన్‌ను ఐదు వార్డులుగా విభజించడం వల్ల ఒక కార్పొరేటర్‌కు పాలన కష్టతరమవుతుందని, ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా బొల్లారం ప్రాంతాన్ని కూకట్పల్లి జోన్‌లో కలపడం కాకుండా



లింగంపల్లి జోన్‌లో కలపాలని సూచించారు. ఈ అంశాలపై భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి గారితో కలిసి తమ అభ్యంతరాలు, సూచనలను గౌరవ కమిషనర్‌కు కూడా తెలియజేశామని మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇచ్చిన మాల సంఘం జేపీసీ నాయకులు

**- మాల సంఘం చేస్తున్న ధర్మ పోరాటానికి పూర్తి మద్దతుతో అసెంబ్లీలో మాట్లాడాలన్నా జేఏసీ నాయకులు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక





తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వర్గీకరణ చట్టం తీసుకొని వచ్చి ఎస్సీలలోని 59 కులాలు ఉండగా 58 కులాలకు పూర్తిగా అన్యాయం చేస్తున్న ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని. వెంటనే అన్ని కులాలకు సమన్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ సవరణ చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చేస్తున్న ధర్మ పోరాటానికి. తమ పూర్తిగా మద్దతు తెలిపాలని తెలంగాణ రాష్ట్రంలో మాల జాతి అంతరించిపోకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఉప్పల్ శాసనసభ్యులు. బండారి లక్ష్మారెడ్డి కి తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులు సమస్యలను ముఖ్యంగా మాల విద్యార్థులకు మాల నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ అసెంబ్లీలో మా తరపున పోరాడాలని మాల సంఘాల జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ డాక్టర్ మందాల భాస్కర్. గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేరాబాలకిషన్ (బాలన్న ) ఉప్పల్ నియోజకవర్గం మాల సంగాల జేఏసీ నాయకులు మాస శేఖర్ బత్తుల రమేష్ బత్తుల దిలీప్ అలక నరసింహారావు సఖి గంగాధర్ రావు మాల సంఘాల ఉప్పల్ నియోజకవర్గం నాయకులు ఎం శేఖర్ పి ప్రసాద్ రావు ఎం శ్రీనివాస్ ఎం రఘువరన్ ఏ వీర ఎన్ రాంబాబు బి అర్జున్ కే రాములు డి పురుషోత్తం పాల్గొన్నారు

# పార్టీ మారినా ప్రజల మద్దతు మారలేదు

**- సేవలే ఓట్లుగా మారిన అరుదైన ఉదాహరణ**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





పదేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ నుంచి భర్త ఎన్నికల బరిలో నిలిస్తే, నేడు అదే కుటుంబం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున భార్య ప్రజల ముందుకు వచ్చారు. పార్టీ ఏదైనా కావచ్చు కానీ, ప్రజల తీర్పు మాత్రం వ్యక్తి సేవలకే నిలువెత్తు నిదర్శనంగా మారింది. రెండు వేలలోపు ఓటర్లు ఉన్న గ్రామంలోనే 300కు పైగా మెజారిటీతో గెలుపు సాధించడమనేది సాధారణ విషయం కాదు. ఇది కేవలం రాజకీయ లెక్కల ఫలితం కాదు సంవత్సరాలుగా గ్రామ ప్రజలతో కలసి చేసిన సేవలు, ప్రజా సమస్యలపై చూపిన చిత్తశుద్ధి, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వ శైలికి లభించిన ఘనమైన గుర్తింపు. పార్టీ గుర్తు కాదు, పదవి కాదు ప్రజల కష్టాల్లో అండగా నిలిచిన తీరే ఓటర్లను ప్రభావితం చేసింది. గతంలో భర్త చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, నేడు భార్య అదే సేవాభావాన్ని కొనసాగిస్తారన్న నమ్మకం ప్రజల్లో బలంగా పాతుకుపోయింది.గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రతి కుటుంబంతో ప్రత్యక్ష సంబంధం కొనసాగించడం వంటి అంశాలే ఈ కుటుంబాన్ని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానంలో నిలిపాయి. రాజకీయంగా పార్టీలు మారినా, ప్రజల విశ్వాసం మాత్రం మారలేదని ఈ ఎన్నిక మరోసారి రుజువు చేసింది. సేవల రాజకీయాలకు ఇది స్పష్టమైన ఉదాహరణ. అధికార పార్టీ ఎవరిది అన్నది కాదు, ప్రజల కోసం ఎవరు నిలబడుతున్నారు అన్నదే అసలైన విజయం అన్న సందేశాన్ని ఈ ఫలితం బలంగా చాటుతోంది.

# జనం మెచ్చిన నాయకుడు పులి మామిడి రాజు

తెలంగాణ పత్రిక డిసెంబర్ 16



పీఎంర్ అనగా ప్రజల మనిషి రాజు అని, సుహాస్ ప్రాజెక్ట్స్ బిల్డింగ్ ట్రస్ట్ క్రియేటింగ్ ఎక్సలెన్సు చైర్మన్ సామినేని అంజలి మరియు కృష్ణ అన్నారు. పులిమామిడి రాజు జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పట్టణంలో సోమవారం రోజున సుహాస్ ప్రాజెక్ట్స్ అధినేత అంజలి కృష్ణ ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో కలిసి సుహాస్ ప్రాజెక్ట్స్ ఆఫీసు నందు పులిమామిడి రాజును స్టాఫ్ అందరూ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చాన్ని అందించి పి.ఎం.ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి రాజుతో కేక్ కట్ చేపించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇట్టి సందర్భంగా అంజలి మాట్లాడుతూ పులిమామిడి రాజు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని, వారు ప్రజలకు రానున్న రోజులలో పి.ఎం.ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు మరింత సేవాకార్యక్రమాలను అందించాలని, వారికున్న మంచి మనసు ఏమిటంటే పేదవారిని చూడగానే చలించే మనస్తత్వం ఉండడం సంగారెడ్డి జిల్లాలోనే ఎవ్వరికి ఉండకపోవచ్చని, అలాంటి వారు సంగారెడ్డి ప్రజలకు దొరకడం వారి అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో వారి ఆశయం సంగారెడ్డి నియోజక వర్గం ఎమ్మెల్యేగా గెలవడం. వారి కోరికను ఆభగవంతుడు వారికి ప్రసాదించాలని మా అందరి తరపున ప్రార్థిస్తామన్నారు. పులి మామిడి రాజు చేసే మంచి పనిలో మేమందరం ఆయనకు వెన్నంటూ ఉంటామని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఇట్టి మంచి పనికి మా సుహాస్ ప్రాజెక్ట్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఇట్టి కార్యక్రమంలో మహేందర్, యాదయ్య, ప్రసాద్, నకుల్, రాగం అనిల్, సోమ శంకర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే గ్రామపంచాయతీల అభివృద్ధి

**- గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపిన నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు**

మాదుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 16:(సామాజిక తెలంగాణ):-









మాదుగులపల్లి మండలంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు సర్పంచ్ లుగా గెలుపొందడం జరిగింది. బొమ్మకల్ గ్రామంలో బొమ్మకంటి కల్పన, ఆగమోత్కూర్ అండెం రేణుక, పాములపాడు కుసుకుంట్ల అంజయ్య, ఇసుకబాయ్ గూడెం కల్లూరి అనిత వెంకట్ రెడ్డి, మాడుగుల పల్లి ఆరూరి నరేష్, పూసలపాడు పాల్వాయి సైదిరెడ్డి, గురప్పగూడెం పందిరి జానయ్య, నారాయణపురం మల్లీ శిరీష లింగారెడ్డి, కల్వలపాలెం చిట్యాల సునీత, సర్పంచులుగా గెలుపొందడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలే ఈరోజు మా గెలుపుకు కారణమని అన్నారు. సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 2లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల కరెంటు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు, ఇలాంటి ఎన్నో పథకాలు అమలు చేయడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని ఆ యొక్క సంక్షేమ పథకాలు చూసి ప్రజలు మాకు ఓటేసి గెలిపించడం జరిగిందని వారు అన్నారు. మాపై ఎంతో నమ్మకం ఉంచి మాకు గెలుపు కొరకు ఎంతో కృషి చేసినటువంటి రోడ్డు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మా గ్రామాలలో మా గెలుపు కొరకు పాటుపడిన ప్రజలందరికీ అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలకు ఈ టైంలో ఆపద వచ్చిన ఎలాంటి అవసరాలు ఉన్న వారి అండగా నిలబడి వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తామని గ్రామ అభివృద్ధికి ఎంతో తోడుపడతామని వారు అన్నారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వాటన్నిటిని నెరవేరుస్తామని వారు అన్నారు.

# ప్రభుత్వ సలహాదారును కలిసిన దోమకొండ సర్పంచ్

కామారెడ్డి, డిసెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య మంగళవారం రాజధాని లోని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. దోమకొండ అభివృద్ధికి ప్రభుత్వపరంగా వచ్చి అన్ని రకాల నిధులు మంజూరుకు సహకరించాలని నర్సయ్య సభ్యురాలని కోరారు. అభివృద్ధి కోసం నిధులు మంజూరు కృషి చేస్తానని గ్రామానికి పార్టీకి మంచి పేరు తేవాలని నరసయ్యకు సూచించినట్టు తెలిసింది.కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సీతారామరాజు సీనియర్ నాయకులు వార్డు సభ్యులు భక్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ

తెలంగాణ పత్రిక డిసెంబర్ 16 జగిత్యాల జిల్లా ప్రతినిధి



సభకు హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ డీసీసీ అధ్యక్షుడు నందయ్యను నిలదీసిన జీవన్ రెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే సంజయ్‌తో నందయ్య సన్నిహితంగా కార్యక్రమాల్లో పాల్గొనడంపై అసంత ృప్తి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సమక్షంలోనే డీసీసీ అధ్యక్షుడిని ప్రశ్నించిన జీవన్ రెడ్డి వర్గం దీంతో డీసీసీ అధ్యక్షుడు నందయ్య ఘాటు వ్యాఖ్యలు యువజన కాంగ్రెస్ నాయకులు నాపై నమ్మకం ఉంచాలి...... ఇంకా నాకు ప్రొబేషన్ పీరియడ్ నడుస్తోంది, నా వల్ల జగిత్యాల కాంగ్రెస్‌కు లేదా జీవన్ రెడ్డికి చెడ్డ పేరు వస్తే అర్ధగంటలో రాజీనామా చేస్తా, అధ్యక్ష పదవి కోసం కక ృతి పడటం లేదు రాజీనామా పత్రం జేబులోనే ఉంది, నా పదవి జీవన్ రెడ్డి ఇచ్చిన భిక్ష...... ఆయనకు నందయ్య అంటే నమ్మిన బంటు అనే పేరు ఉంది, లూజ్ కామెంట్స్ చేయొద్దు ఇష్టం లేకపోతే ఇదే స్టేజ్‌పై రాజీనామా చేసి వెళ్తా, జీవన్ రెడ్డి అనుమతి లేకుండా ఎక్కడికీ వెళ్లను, ఈ పదవి ఉన్నా ఒకటే, పోయినా ఒకటే.. డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య

# న్యూ భరత్ నగర్ లో ఘనంగా ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**-ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ నాయకులు అన్య బాలక ృష?**
**-న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షుడు జాజుల నగేష్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక



శ్రీనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లమల్ల యాదయ్య ఇంట్లో రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవానికి ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు అన్య బాలక ృష? న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్ గారు న్యూ భారత్ నగర్ కాలనీ జనరల్ సెక్రెటరీ కప్పరి ఎల్లేష్ కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది

# కష్టాల నుంచి విజయం దాకా

## ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న

# వార్డ్ మెంబర్ ఆఫ్రీన్ మొహమ్మద్

కొత్తగూడెం క్రైమ్16డిసెంబర్త్( తెలంగాణ పత్రిక)



రాజకీయ పరిజ్ఞానం లేకుండా, పేద కుటుంబ నేపథ్యంతో ప్రజాసేవలోకి అడుగుపెట్టిన ఆఫ్రీన్ మొహమ్మద్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆమెను, అన్నను తల్లి ఒంటరిగా పెంచి ప్రయోజకుల్ని చేసింది. ఆ కష్టాలే తనకు బలమయ్యాయని ఆఫ్రీన్ చెబుతున్నారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికల సందరరేలో వార్డ్ మెంబర్గా పోటీ చేయాలనుకున్నప్పుడు ఎలాంటి టికెట్ దొరకకపోవడంతో నిరాశకు గురయ్యారు. చివరికి కాంగ్రెస్ పార్టీ నూతన ఆలోచనతో ఆమెకు అవకాశం కల్పించగా, సర్పంచ్ గుగులోతు బాబురావు , గుగులోతు తార భాయ్ ఆశీర్వాదాలతో 3వ నెంబర్ వార్డ్ మెంబర్గా బరిలోకి దిగారు. ఎన్నికల ప్రచారం సమయంలో 'అమ్మాయి' అన్న కారణంతో తక్కువ చేసి మాట్లాడిన సందరాలు ఆమెను తీవ్రంగా బాధించాయి. అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా, తనతో పాటు పోటీ చేసిన అన్నలు, అక్కలు, కాంగ్రెస్ పార్టీ బాబు క్యాంప్ నాయకుల సహకారం, పవన్ అన్న, కన్ను అన్నల మద్దతుతో20 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ప్రత్యర్థులపై ఘన విజయం సాధించారు. గెలుపు తర్వాత కూడా ప్రజల సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తూ, తప్పులు జరిగితే నిలదీస్తూ, అవినీతికి వ్యతిరేకంగా గళమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావాలనే లక్ష్యంతో రోజువారీగా పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. "డబ్బు, మద్యం, కాళ్ల కింద పడి దండాలు పెట్టడం కాదు ప్రజాభివ ృద్ధికి బాటలు వేయడమే నిజమైన రాజకీయం" అని ఆమె స్పష్టం చేశారు. ఒంటరిగా ఉన్నా సరే, తన వెనుక ఉన్న కాంగ్రెస్ కుటుంబం సహకారంతో ప్రజాసేవ బాటలో ముందుకు సాగుతానని ఆఫ్రీన్ మొహమ్మద్ ధీమా వ్యక్తం చేశారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున క ృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సైకి ఎదురు చెప్పినందుకు కానిస్టేబుల్ సస్పెన్షన్

కామారెడ్డి , డిసెంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్లోఎన్నికల విధుల్లో చెప్పిన పనిచేయకుండా ఎస్సైకి ఎదురు మాట్లాడిన ఏఆర్ కానిస్టేబుల్ పై సస్పెన్షన్ వేటు పడినట్లు సమాచారం. ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని ఓ మండలంలో డ్రైవర్గా పనిచేస్తున్న కానిస్టేబుల్ మరొక మండలంలో ఎన్నికల విధుల్లో పనిచేస్తున్నాడు. సదరు మండలానికి చెందిన ఎస్సై.. ఏఆర్ కానిస్టేబుల్ను ( పెట్రోలింగ్కు వెళ్లాలని చెప్పగా.. తాను ఇప్పుడే వెళ్లి వచ్చానని, మా ఎస్సైకి అడిగి చెప్తానని బదులిచ్చాడు. దాంతో తన మాటకు ఎదురు చెప్తావా అంటూ.. విషయాన్ని సదరు ఎస్సై ఎస్పీ ద ృష్టికి తీసుకెళ్లగా ఏఆర్ కానిస్టేబుల్పై సస్పెన్షన్ వేటు వేసినట్టుగా తెలుస్తోంది. అయితే సస్పెన్షన్కు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు వెలువడలేదు.

## ఢిల్లీలో సోనియా గాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను సోనియా గాంధీకి అందజేసిన సీఎం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

తెలంగాణలో డిసెంబర్ 8,9 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025 వివరాలను సోనియా గాంధీకి వివరించిన ముఖ్యమంత్రి ప్రజా పాలనలో రెండేళ్లుగా అమలు జరుగు తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం తీసు కుంటున్న చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సోనియా గాంధీకి వివరించిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రజా ప్రభుత్వ పనితీరు రాష్ట్ర అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టిని అభినందించిన సోనియా గాంధీ తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తెర్సుకెళ్లాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ.

## హైదరాబాద్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ జూనియర్ కళాశాల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

- హైదరాబాద్ జకాత్ ట్రస్టు నల్లగొండ జిల్లా ఇంచార్జీ ఎండీ. నిరంజన్ అలీ



మిర్యాలగూడప్రతినిధి//డిసెంబర్ 16:(తెలంగాణ పత్రిక):-

హైదరాబాద్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎక్స్ లెన్స్ జూనియర్ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి ఈ నెల 15 నుండి 15జనవరి వరకు దరఖాస్తు చేసు కోవాలని హైదరాబాద్ జకాత్ ట్రస్టు నల్లగొండ జిల్లా ఇంచార్జీ ఎండీ. నిరంజన్ అలీ తెలిపారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్యానందిస్తారని బైపిసి, ఎంపిసి, ఎంఇసి కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 2సంవత్సరాల ఇంటర్ విద్యతో పాటు నిట్, నీట్, జెఇఇ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల పేద ముస్లిం, ముస్లిమేతర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9866550886కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రానున్నది మన ప్రభుత్వమే ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 16(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ మండలంలో తాజాగా ఎన్నికైన నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్‌లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే గారిని కలిశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు ఉప సర్పంచ్‌లు మరియు వార్డ్ మెంబర్‌లు ఝరసంఘం బర్దిపూర్ జహీరాబాద్ మండల్ కొత్తూరు బి హెూతి బి బుచినేల్లి సత్వార్ అల్గోల్ గోవిందపూర్ మొగుడంపల్లి మండల్ జాడి మల్కాపూర్ ధనసిరి విట్టు నాయక్ తండా గ్రామాల వారిని శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ప్రతి ఒక్కరూ అద్భుతంగా పని చేసి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవడంపై వారిని ఎమ్మెల్యే అభినందించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి పని చేసిన విధానమే తిరిగి విజయం సాధించేందుకు దోహదం చేస్తుందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తిరిగి ప్రభుత్వాన్ని స్థాపించనున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదమే మాకు బలం రానున్నది మన ప్రభుత్వమే అని వారు ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ యువ నాయకులు మిథున్ రాజ్ గ్రామాల మాజి సర్పంచ్‌లు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేస్తే ఎంతటి వారైనా శిక్ష అనుభవించాల్సిందే

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

కామారెడ్డి, డిసెంబర్ 16, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాద ఘటనలో గాయపడిన బిట్ల భారతి (హైదరాబాద్ యశోద ఆసుపత్రి) బాలమణి (వెల్లన్స్ హాస్పిటల్) చికిత్స పొందున్న వారిని స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేసి, వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే సంబంధిత ఆసుపత్రులలోని వైద్యులతో మాట్లాడి, గాయపడిన వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులపై సమాచారం తెలుసుకున్నారు. బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఖర్చుకు వెనకాడకుండా అత్యుత్తమ చికిత్స అందించాలనీ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా వైద్య సేవలు అందించాలని వైద్యులను ఎమ్మెల్యే గారు కోరారు. అదేవిధంగా, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఎమ్మెల్యేఈ కష్ట సమయంలో తాము పూర్తిగా వారి పక్షాన ఉన్నామని, అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ గ్రామంలో జరిగిన ఈ ప్రమాద ఘటన అత్యంత దురదృష్టకరం, హృదయ విదారకం. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ, డీఎస్పీ గారులతో మాట్లాడి సంపూర్ణ విచారణ చేపట్టాలని ఆదేశించామని, ఈ సంఘటనకు సంబంధించి ఒకరిని రిమాండ్‌కు తరలించినట్లు కూడా వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకుని సాధారణ జీవితం గడపాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# 25 రోజులుగా తాగునీటి కష్టాలు

- పిట్టలవాడ ఎస్సీ కాలనీలో అధికారుల నిర్లక్ష్యం !
- సంబంధిత ఏఈ కు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు.
- మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలి.

హుజురాబాద్ డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డ్ పిట్టలవాడ ఎస్సీ కాలనీలో గత 25 రోజులుగా తాగునీటి సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నీరు లేక కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, సంబంధిత మున్సిపల్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలనీలో రోజువారీ అవసరాలైన తాగు నీరు, వంట, స్నానం వంటి కనీస అవసరాలకే ప్రజలు బయట ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు చెబుతున్నారు.ఈ సమస్యపై పలుమార్లు మున్సిపాలిటీ అధికారులకు, సంబంధిత ఏఈ కు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీటి సరఫరాకు బాధ్యత వహిస్తున్న ఫిట్టర్ స్వామికి అనేకసార్లు ఫిర్యాదు చేసినా, సమస్యను పరిష్కరించకుండా నిర్లక్ష్య సమాధానాలు చెబుతూ కాలయాపన చేస్తున్నారని స్థానికులు వాపోతున్నారు."నీళ్లు రావట్లేదని చెప్పితే రేపు చూస్తాం అంటారు కానీ రోజులు గడుస్తున్నా పరిస్థితి మారలేదు" అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా స్పందించకపోవడంతో తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు నిరాశకు గురవుతున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే నీటి సమస్యను పరిష్కరించాలి, బాధ్యత వహించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పిట్టలవాడ ఎస్సీ కాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని హెచ్చరించారు.

# మూడో విడత ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశాం

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి, డిసెంబర్ 16,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలోమూడో విడత ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలకు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఐదు అంచెల భద్రతా వ్యవస్థలో మొత్తం 812 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రెండు అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు , మూడు అంతర్ జిల్లా చెక్‌పోస్టులు, 25 ఎఫ్ఎస్టీ బృందాలు, ఐదు ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తుతో పాటు అదనంగా 37 రూట్ మొబైల్ పార్టీలు, ఎనిమిది స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు, మూడు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ బృందాలు మోహరించామని పేర్కొన్నారు. మూడో విడత ఎన్నికల్లో 10 క్రిటికల్, 9 సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే ముగింపు సమావేశం





- ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్ దాస్

నర్సంపేట డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ ఆధ్వర్యంలో రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులు మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు "ఫ్రెషర్స్ డే వెల్కమ్" కాలేజీ డే " సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గత మూడు రోజుల నుండి మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం వైద్య విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా, సంతోషంగా పలు రకాల ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మంగళవారంరోజు ముగింపు సమావేశం సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ మాట్లాడుతూ వైద్య విద్యార్థులు కేవలం పాఠాలు నేర్చుకోవడమే కాకుండా జ్ఞానాన్ని సంపాధించడమే కాకుండా మానసికోల్లాసానికి ఆటలు, పాటలు కూడా ఎంతో అవసరమని అలాగే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే మంచి జ్ఞానన్నీ అలాగే మానవ సంబంధాలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ వైద్యవృత్తి అనేది అతి పవిత్రమైనది, భగవంతుడి తర్వాత ప్రజలు కొలిచేది డాక్టర్ని మాత్రమే కాబట్టి విద్యార్థులు ఇప్పటినుంచే మంచి క్రమశిక్షణతో మంచి ఆరోగ్యంతో వైద్య విద్యను నేర్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సరైన వైద్యాన్ని అందించడానికి ఈ నాలుగున్నర సంవత్సరాలు కష్టపడి పూర్తి చేయాల్సిందిగా కోరడమైనది. ఈ ముగింపు సమావేశం సందర్భంగా గత మూడు రోజుల నుంచి ప్రొఫెసర్లు, సిబ్బంది, వైద్య విద్యార్థులు క్యారమ్స్ చెస్, బాడ్మింటన్, టెన్నికాయట్, రన్నింగ్, త్రో బాల్ మొదలైన ఆటలు సీనియర్, జూనియర్ లెవెల్ లో పాల్గొనడం జరిగింది అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్స్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. వీటిలో గెలుపొందిన పలువురికి బహుమతులు ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్ అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అన్ని విభాగాతిపతులు, సిబ్బంది వైద్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది.ప్రిన్సిపాల్ ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గ్రామపంచాయతీ ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి

**– జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**– ఈ నెల 17న 3వ విడతలో ఎన్నికలు నిర్వహించే పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**

నర్సంపేట డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

జిల్లాలో 3వ విడతలో బుధవారం నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను పటిష్టంగా, సజావుగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నర్సంపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో, నెక్కొండలోని మహేశ్వరి గార్డెన్స్‌లో, ఖనాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, చెన్నారావుపేట ఎంపిడిఓ కార్యాలయ ఆవరణ లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానం, భద్రతా ఏర్పాట్లు, సిబ్బందికి కల్పించిన సౌకర్యాలను వేర్వేరుగా మండలాలవారిగా పరిశీలించి



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను, ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియ జేయాలని సూచించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితాలు, ముద్రలు, ఫారాలు తదితర ఎన్నికల సామాగ్రి సమయానికి, పూర్తి స్థాయిలో అందేలా చూడాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సమయంలో గందరగోళం లేకుండా క్రమబద్ధంగా నిర్వహించాలని, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, ఉద్యోగులు పూర్తిస్థాయి బాధ్యతతో పనిచేసి ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా ముగిసేలా సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు, అవసరమైన చోట వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, సుమా, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా నోడల్ అధికారులు ఎం పి డి ఓ లు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం బిఆర్ఎస్ నూతన సర్పంచ్లు

మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 16:(తెలంగాణ పత్రిక):–

మిర్యాలగూడ నాగర్జునసాగర్ నియోజకవర్గల లోని మాడుగులపల్లి మండలంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా భారీ మెజార్టీతో గెలవడం జరిగింది. చిరుమర్తి పురేళ్ళ నాగమణి, గండ్రవాణి గూడెం బొబ్బిలి కావ్య, సీత్యతండా రాయరపు ఉమారాణి, కుక్కడం ఊర ప్రసన్న, తోపుచర్ల నన్నేబోయిన పర్వతమ్మ, కనేకల్ స్వర్ణాల నాగరాజు యాదవ్, గోపాలపురం వీరబోయిన నాగరాజు యాదవ్, గ్రామాలలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలవడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో చేసినటువంటి అభివృద్ధి మా యొక్క గెలుపుకు కారణం అని మాపై ఎంతో నమ్మకం ఉంచి మాకు బిఆర్ఎస్ నుంచి సర్పంచ్ అభ్యర్థిగా



ఇచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర రావు, మరియు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామాలలో వారి గెలుపు కొరకు పాటుపడిన ప్రజలకు బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రుణమాఫీ, వృద్ధాప్య



పెన్షన్, రైతు భీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మైనటువంటి ఇంకా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు ఎంతో భరోసా కల్పించారని వారు అన్నారు. ప్రజలు ఇప్పటికీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. మా గెలుపుకు ఆ యొక్క అభివృద్ధి పథకాలే కారణమని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారము గ్రామాభివృద్ధి కట్టుబడి ఉంటామని గ్రామ అభివృద్ధిలో గ్రామంలోని చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారికి తెలియజేశారు.

## హఫీజ్ పేట్, సాయినగర్‌లోని అంగన్వాడీ కేంద్రంకు ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మాణం చేయాలి

**– కైతాపురం జితేందర్ బీజేపీ అధ్యక్షులు హఫీజ్ పేట్ డివిజన్,**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 16.

హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్, సాయి నగర్ బస్తీ లోనీ అంగన్వాడీ కేంద్రంను సందర్శించి వివిధ సమస్యల వివరాలను సేకరించడం జరిగింది, ఈ సందర్బంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ సాయి నగర్ బస్తీలో అంగన్వాడీ కేంద్రంను కిర్బీ షీట్లతో రూమ్ ఏర్పాటు చేసి వదిలేశారు, కరెంట్ వసతి లేక ఎండ వేడికి ఉబ్బరంతో చిన్న పిల్లలు ఇబ్బంది



పడుతున్నారు, వాష్ రూమ్ లేవు, అంగన్వాడీ కేంద్రం ముందర మస్కా కుంట చెరువు ఉండడం, ప్రహరీ గోడ లేక పోవడం ప్రమాదకరంగా ఉన్నది, మస్కా కుంట చెరువు మొత్తం చెత్త , బురదతో ఆ ప్రాంతం దుర్వాసనతో ఉన్నది, చెరువు వద్ద పరిశుభ్రత పాటించకపోవడం ,అక్కడ కనీస వసతులు లేక చాలా ఇబ్బందిగా ఉంటున్నారు,కావున అంగన్వాడీ కేంద్రం ఉన్న స్థలాన్ని ప్రభుత్వం ప్రహరీ గోడతో నూతన భవనం నిర్మించాలని, స్థలం అన్యా క్రాంతం కాకుండా చూడాలి అని అన్నారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగన్ గౌడ్, డివిజన్ బీజేపీ కార్యదర్శి సుబ్బారావు ,డివిజన్ బీజేపీ ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్ , డివిజన్ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి బాలరాజు , బీజేపీ నాయకులు శ్రీకాంత్, కార్తీక్, లోకేష్, నిఖిల్ , నాగరాజు మరియు స్థానిక బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు రండి జిల్లా ప్రధాన న్యాయమూర్తిని ఆహ్వానించిన భద్రాచలం ఆలయ ఈవో

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

ఈనెల 29, 30 తేదీల్లో భద్రాచలంలో జరగనున్న ముక్కోటి ఏకాదశి మహోత్సవాలకు ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరుతూ భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ కు మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వాహక అధికారి దామోదర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి చాంబర్‌లో ఆలయ ఈఓ దామోదర్



రావు, న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను సన్మానించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయంలో చేపడుతున్న ఏర్పాట్లను అడిగి వివరాలు తెలుసు కున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భద్రాచలం ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. భక్తులకు తాగునీరు, వసతి, వైద్య సేవలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణతో పాటు పటిష్టమైన భద్రతాఏర్పాట్లు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. సంబంధిత శాఖల సమన్వయంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలను భక్తులు మెచ్చేలా ఘనంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.

# నిజామాబాద్ జిల్లా హైవే పై కాల్పుల కలకలం

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, డిసెంబర్ 16, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లాలో కాల్పుల ఘటన కలకలం రేపింది. ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి పై దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని దేవితండా సమీపంలో ఈ సంఘటన జరిగింది. యూపీకి చెందిన సల్మాన్ అనే వ్యక్తి దేవీ తండా వద్ద ఉన్న ఓ దాబా హెూటల్ వద్ద లారీని ఆపాడు. మరో లారీలో వచ్చిన ఇద్దరు దుండగులు వారి లారీని అక్కడే నిలిపారు. అనంతరం కాల్పులు జరిపారు. దీంతో సల్మాన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు చెందాడు. కాల్పులు జరిపిన దుండగులు చంద్రాయన్ పల్లి అనే గ్రామం వద్ద లారీని వదిలేసి పారిపోయారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## డీలిమిటేషన్ కారణంగా 10 కాలనీలవాసులు యునైటెడ్ కాలనీ ఫోరమ్ ఏర్పాటు

**– బీరప్ప గడ్డ డివిజన్లో స్వరూప్ నగర్ డివిజన్ గా మార్చాలని డిమాండ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

పునర్విభజనకు వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ కార్యాలయం ఉప్పల్ జిహెచ్ఎంసి కమిషనర్‌ను 10 కాలనీల సభ్యులం కలుపుకొని జిహెచ్ఎంసి అధికారులను కలవడం జరిగింది బీరప్ప గడ్డ ప్రకటించిన డివిజన్ నీ స్వరూప్ నగర్ డివిజన్ గా ప్రకటించాలని మా డిమాండ్ ఈ కార్యక్రమానికి 10 కాలనీల సభ్యులం పాల్గొనడం జరిగింది సెవెన్ హిల్స్ కాలనీ శ్రీధర్ గుప్తా స్వరూప్ నగర్ నుండి కృష్ణమాచారి గణేష్ నగర్ నుండి సత్య పాల్ కావేరి నగర్ నుండి సుధాకర్ రెడ్డి పద్మావతి కాలనీ నుండి నవీన్ వెంకటేశ్వర కాలనీ నుండి బిక్షపతి కాలనీలో సీనియర్ నాయకులు కే అంజి రెడ్డి కొండ హనుమంతు లక్ష్మణచారి మోహన్ మోహన్ రెడ్డి రామయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిహెచ్ఎంసి కౌన్సిల్లో డిలిమిటేషన్ అభ్యంతరాలు తెలిపిన రాగం నాగేందర్ యాదవ్.

శేలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 16.

హైదరాబాద్ జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన అజెండా నెం. 20 కార్పొరేషన్ 9వ ప్రత్యేక సమావేశంలో పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీఅరేక పూడి గాంధీ, తదితర ఎమ్మెల్యేలు, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లతో కలిసి ఎలక్షన్స్, జిహెచ్ఎంసీలో 27 యూఎల్బీల విలీనం, మున్సిపల్ కార్పొరేషన్‌ను వార్డులుగా విభజించడం మరియు వార్డుల డీలిమిటేషన్ కోసం సూచనలు, అభ్యంతరాల చర్చలో భాగంగా శేరి లింగంపల్లి డివిజన్‌లో సూచనలు అభ్యర్థనలు వ్యక్తం చేసిన శేరిలింగం పల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. భవిష్యత్తు కార్యాచరణపై, విధివిధానాలపై మేయర్ కి కౌన్సిల్ సమావేశంలో వ్యక్తం చేశారు.

## అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

**– మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 16 తెలంగాణ పత్రిక

అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి అని మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి అన్నారు చిలుక నగర్ డివిజన్



బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటయ్యండి అభివృద్ధికి బాటేయ్యండి

**– అందుగులపల్లి అభ్యర్థులు గా ఆదరించి గెలిపించండి**

**– తలారి స్వప్న 1వ వార్డు అభ్యర్థి, తలారి సాగర్ 2వ వార్డు అభ్యర్థి**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్16 (తెలంగాణ పత్రిక )

అభివృద్దే నా ద్యేయం ప్రజాసేవే నా లక్ష్యం మీ ఓటును తాకట్టు పెట్టి అమ్ముడు



పోకండి అసలైన అభివృద్ధి చేసే నాయకున్ని ఎంచుకోండి. అందుగుల గ్రామ వార్డు అభ్యర్తులుగా తలారి స్వప్న సాగర్ పోటీ చేస్తున్నారు. వారు మాట్లాడుతూ ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి ఎల్లవేళల అందరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి పాటుపడి గ్రామపంచాయితి వార్డ్ మెంబరులు గా గెలిపించగలరని మా యొక్క గౌను గ్యాస్ పొయ్యి గుర్తుకే మన ఓటుఅర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని, గ్రామ ప్రజలకు, వార్డు ప్రజలకు ఏ సమస్యవచ్చిన అందు బాటులో ఉంటానని, ప్రజాసేవ నాకు ముఖ్యమని, నన్ను ఆశీర్వదిం చండి. మీ బిడ్డగా నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. వార్డు అభివృద్ధి పరు స్తానని, గెలుపే నా లక్ష్యమని కావున వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటును గౌను గ్యాస్ పొయ్యి గుర్తుపై ఓటు వేసి మమల్ని అధిక మెజారిటీతో గెలిపించగలరని మనస్ఫూర్తిగా ప్రజలకు కోరు కుంటూ మీ వార్డు అభ్యర్థులు తలారి స్వప్న సాగర్